పోస్టుఖర్చుతో వందా వివరాలు

దిన పత్రిక 15 పైసలు

	విశాలంద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-62	రు. 5-00
3 నెలలకు	13-86	15-00
6 నెలలకు	27-72	30-00
సంవత్సరమునకు	55-44	60-00

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. 203

విశాలాంధ్ర

7ంలు 4244

పంపుటి 23 సంచిక 183 | విజయవాడ 29-9-73 శనివారం | 6 పేజీలు 15 పైసలు



కొత్తగూడెం థర్మల్ స్టేషన్ నాల్గవ దశకు అనుమతి : విజయవాడ, ఎగువసీలేరులకు ఆమోదం

హైద్రాబాద్, సెప్టెంబరు 28

కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రం (2×110 మెగావాట్లు) నాలుగవదశకు, ఎగువసీలేరు హైడ్రోఎలక్ట్రిక్ పథకం విస్తరణకు ప్రణాళికాసంఘం ఆమోదాన్ని తెలియచేసింది.

విజయవాడ సమీపంలో థర్మల్ విద్యుత్ కేంద్రానికి (2×200 మెగావాట్లు) కూడా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించింది.

ఈ విషయాలను నేడిక్కడ పత్రికా గోష్ఠిలో గవర్నర్‌సలహాదారు శ్రీ హెచ్. వి. శరీన్ ప్రకటిస్తూ బదవ ప్రణాళికలో విద్యుత్ రంగానికి రు. 400 కోట్లు పెట్టుబడులు వుండాలని రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించిందని తెలిపారు.

కొత్తగూడెం నాలుగవ దశ పథకం సివిల్‌పన్నులు అప్పుడే ప్రారంభ మయ్యాయని, జనరేటింగ్ పెట్లకు ఆర్డర్లు యివ్వటం జరిగిందని శ్రీ శరీన్ అన్నారు.

విజయవాడ థర్మల్‌స్టేషన్‌కు సంబంధించి స్థలసేకరణ కార్యక్రమం ప్రారంభ మయిందన్నారు.

ప్రతి సంవత్సరం ప్రణాళిక పెట్టుబడులో 40 శాతం విద్యుత్‌కు కేటాయిస్తున్న వల్లనే ఇవన్నీ తీర్చివిధంగా విద్యుత్ ఉత్పత్తి కావటం లేదన్నారు. నాలుగవ ప్రణాళికఅంతకు మొత్తం విద్యుత్‌ఉత్పత్తి 3500 మెగావాట్లు వుంటుంది. కొత్తగూడెంలోని మూడు యూనిట్లను అప్పటికిప్రారంభిస్తారు.

బదవ ప్రణాళిక ముగింపునాటికి విద్యుత్ అవసరాలు 1640 మెగావాట్లు వుంటుందని, అందుకే ఉత్పత్తి కి 2300 మెగావాట్లు వుండాలని శ్రీ శరీన్ అన్నాడు.

ఈ లక్ష్యాన్ని సాధించేందుకు అనేక పథకాలు చేపట్టడం జరుగుతుంది. దిగువ కృష్ణపై హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు మొదటికో [illegible] పనిని త్వరితంచేసి 1974లో ఉత్పత్తిప్రారంభిస్తారు. రెండవ దశను కూడ ముందుగానే చేపడతారు.

మూడవ ప్రణాళికకాలంలో ప్రారంభించబడిన శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితంగా చేయటం జరుగుతుంది. మొదటి యూనిట్ 1977 జూన్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తుంది. మిగతా రెండు యూనిట్లనుకూడ బదవ ప్రణాళికలోనే ప్రారంభిస్తాయి. నాలుగవ యూనిట్‌ను 1978 జూన్‌లో పూర్తిచేస్తారు.

నాగార్జునసాగరు పంప్‌డ్‌స్టోరేజ్ పథకానికి ప్రణాళికాసంఘంలో హామీలభించింది. సివిల్ పన్నులను త్వరలోనే చేపట్టటం జరుగుతుందని శ్రీ శరీన్ అన్నారు.

షట్పూత్ర పథకం విభిన్న ప్రతి

షట్పూత్ర పథకం విభిన్న ప్రతి త్వరలో అందుతుందని ఆశిస్తున్నానని, దానిని పత్రికలకు విడుదల చేయటం జరుగుతుందన్నారు.

పథకంపై కొన్ని దురభిప్రాయాలున్నాయని కొంతమందివిలేకరులు అనగాపథకం స్పష్టంగా వున్నదని, కేంద్ర మంత్రి శ్రీ కె. సి. పంత్ కొన్ని వివరణలుకూడ యిచ్చారన్నాడు.

పెద్దపల్లి ఘటనపై ప్రత్యేక విచారణ

కరీంనగర్‌జిల్లా పెద్దపల్లి గ్రామంలో హోటల్ కార్మికుడు బాపాను పోలీసుస్టేషన్ [illegible]

తాజావార్త

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

20 లక్షల టన్నుల ఆహారధాన్యాలు సరఫరాకు సంబంధించి సోవియట్ యూనియన్ చేసిన ప్రతిపాదనను భారత్ ఆమోదించింది.

ఈ ధాన్యాలను దుబాయి ప్రాంతానికి సరఫరా చేస్తారు. సోవియట్ నాయకుడు బ్రెజ్నెవ్ యీవారం ప్రారంభంలో ప్రధాని శ్రీమతి గాంధీకి రాసిన లేఖలో యీప్రతిపాదన చేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ మెట్రిక్యులేషన్, బి. ఎ. ఫైనల్ (ఎం. ఆర్.) ఫలితాలు రేపటి సంచికలో...

పట్పూత్రపథకంపై బురదజల్లేయత్నాలు

శ్రీ బ్రహ్మానందరెడ్డి విమర్శ

హైద్రాబాద్, సెప్టెంబరు 28

ఆంధ్రప్రదేశ్ సమస్యను పరిష్కరించే పట్పూత్ర పథకంపై బురదజల్లే ప్రయత్నాలపట్ల మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి విచారం వ్యక్తంచేస్తూ యీ ప్రయత్నాలు రాజకీయ దురుద్దేశంతో చేస్తున్నవని నేడిక్కడ అన్నారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పథకాలతో విమర్శ చేస్తున్నారన్నాడు. పథకాన్ని విమర్శిస్తున్న కొంతమంది నాయకులు రాజకీయ కారణంతోగాని లేక పరిగ్రహమైన అంగీకారం చెప్పటం లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నాడు. పథకాన్ని తమ యిష్టమొచ్చినట్లు "అమ్మవేత, అడుక్కుతిను పథకం పరిష్కారం" అని అస్పష్టమయిన వ్యతిరేకించటం జరుగుతున్నదన్నారు.

విద్యార్థులకు, మేధావులకు విజ్ఞప్తి

పథకాన్ని అర్థంచేసుకుని పరిష్కార ప్రయత్నానికు అడినిందించవలసిందిగా మేధావులకు, విద్యార్థులకు, ప్రజలకు మాజీముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశాడు.

పథకానికి కొన్నివర్గాల నుండి వచ్చిన వ్యతిరేకత అనుకోనిదేమీ కాదని శ్రీబ్రహ్మానందరెడ్డి అన్నాడు. అయితే దీనిపై వివరించేందుకు విరాకరించారు.

పథకం ఎవరికి లాభించిందని ప్రశ్నించగా "వ్యక్తులుగా ఎవరు నష్టపోయింది. ఎవరు లాభపడింది నాకు తెలియదు మొత్తంమీద ఆంధ్రప్రదేశ్ ప్రజలు లాభపడ్డారు" అని ఆయనఅన్నాడు.

పథకంవల్ల ఆంధ్ర, తెలంగాణాలకు అసమానాలు దెబ్బతినలేదన్నాడు రాజకీయ సంక్షోభంవల్ల ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దెబ్బతిన్నదన్నాడు. రాష్ట్రపరిధిలో అభివృద్ధి వివిధ రంగాల కార్యక్రమాల అభివృద్ధిపై ఆధారపడి వుంటుందన్నారు.

పథకంవల్ల అనేకమంది తెలుగువారు, ఇతర ప్రముఖులు తోడ్పాటు ప్రకటించడం.

(మిగతా 2 వ పేజీలో)

840 మందిపాక్ యుద్ధ ఖైదీలు స్వదేశం చేరిక

బాన్, సెప్టెంబరు 28

840 మంది పాకిస్తాని యుద్ధఖైదీలు, నిర్బంధంలోవున్న పౌరులను పాత దేశానికి తరలించేందుకై యిక్కడ రెండు మెటల్ గేట్లవద్ద వరసలలో నిలబెట్టారు. ఉదయం గం. 8-30కి ప్రారంభమై మధ్యాహ్నం గం.12-00ల లోపుగానే యీ తిరలింపు కార్యక్రమం పూర్తయింది.

ఇవాళ, రేపు భారతదేశం నుండి 891 ప్రభుత్వపౌరులు విడుదలయింది. మంది పాక్ యుద్ధఖైదీలను, నిర్బంధంలో పాక్ యుద్ధ ఖైదీలతో బందీన రైలులో [illegible]

(మిగతా 2 వ పేజీలో)

ముగ్గురు అగ్రశ్రేణి నటీమణులు కలసి నటించిన మనోహర వర్ణ చిత్రం!



ఆంధ్ర: తారకరామ సిడిడ్: నవభారత్ నైజాం: శ్రీ తారకరామ

విశాలాంధ్ర

1973 సెప్టెంబరు 29 శనివారం

ప్రజా కార్యాచరణ

పౌలకవర్గం అనుసరిస్తున్న అరకొర, అస్తవ్యస్త విధానాలవల్ల ఏర్పడిన ఆహార కొరత, మానవ కల్పితమనీ, కృత్రిమమనీ రుజువైంది. లేకపోతే భారత కమ్యూనిస్టుపార్టీ; యితర ప్రజా సంఘాల ఆధ్వర్యాన గత రెండు మాసాలుగా మహోధృతంగా సాగుతున్న ఉద్యమంలో బయటపడ్డ కోట్ల రూపాయల విలువచేసే ఆహార ధాన్యాలు, నిత్య జీవితావసర వస్తువులు, వంట నూనెలు, ఎరువులు, కిరోసిన్ ఎక్కడివి?

భారత రాజధానితో సహా అన్ని ప్రధాన నగరాల్లోనూ, జిల్లా కేంద్రాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ వేలమంది; దేశాన్ని కొల్లకొడుతున్న స్వలాభాపేక్షపరులైన సాంఘిక వ్యతిరేక శక్తులకు, దొంగ నిల్వదారులకు, బ్లాక్ మార్కెట్టు దారులకు వ్యతిరేకంగా క్రమశిక్షణతో గూడిన అధిక ధరల వ్యతిరేక ఆందోళనను నిర్వహించి అనేక విజయాలు సాధించారు.

తాత్కాలికంగానైనా ధరల విషయంలో కొంత ఉపశమనం కలిగింది. కొన్ని రాష్ట్రాలు దేశ రక్షణ నిబంధనలు, అత్యవసర వస్తువుల చట్టం క్రింద ధరలను నిర్ణయించవలసివచ్చింది. కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులు దొంగనిల్వలనుబయటకు లాగే ఉద్యమంతో బలవంతంగానైనా సహకరించారు. కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్‌లోని ప్రగతిశీలశక్తులూ, బలుకుబడిక్రింద వుండే ప్రజలు, కొన్నిచోట్ల మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు కలిసి ఆహార ఆందోళనలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడులలో ఈ సమస్యపై వామపక్షపార్టీలు ప్రజాసంఘాల పిలుపుపై రాష్ట్రవ్యాపితంగా 'బంద్' జయప్రదంగా నిర్వహించబడింది. దేశంలో నెలకొనివున్న నికాశా, నిస్పృహలు ఆసరాగా తమ పబ్బం గడుపుకోజూచిన ప్రతీభూత శక్తులు కొంత మేరకైనా వెనుకడుగు వేశాయి.

భారత కమ్యూనిస్టుపార్టీ అగ్రగామిగా వుండి నడిపిన యీ మహోద్యమం వామపక్ష శక్తుల ఐక్య పోరాట అవసరాన్ని, ప్రాధాన్యతను స్పష్టంచేసింది.

ఇన్నాళ్ళూ మానముద్రలోవున్న కాంగ్రెస్ మూల విరాట్టులు సైతం కళ్ళువిప్పి ఆహార సంక్షోభం కృత్రిమమైనదని చివరకు అంగీకరించారు.

అయితే యింతమాత్రాన పరిస్థితి చక్కబడలేదు. బియ్యం టోకు వ్యాపారం స్వాధీనంతోసహా అనేక సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నీళ్ళునములుతున్నది. కాంగ్రెస్‌లోపల, బయటవున్న భూస్వామ్య, దొంగనిల్వదారుల అనుకూల వర్గాల వత్తిళ్ళకు లొంగిపోతున్నది. కొద్ది రాష్ట్రాల్లో మినహా ముఖ్యమంత్రులు యింకా తమ పాత విధానాన్ని అనుసరిస్తూ మారుతున్న పరిస్థితులను గమనించడంలేదు.

అందుకే తిండిదొంగలకు వ్యతిరేకంగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపైన పోరాటం కొనసాగించాలనీ, ఉధృత రూపంలో నిర్వహించాలనీ, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలనీ యిటీవల భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి పిలుపు యిచ్చింది. ఈ పిలుపు మేరకు ఈ నెల 27 న దేశవ్యాపితంగా ఘెరావోలు, ప్రదర్శనలు నిర్వహించారు. ఇప్పటికి అందిన సమాచారం ప్రకారం ఈ ప్రత్యక్ష కార్యాచరణ దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ జరిగింది. అనేకమంది పెద్ద ఎత్తున అరెస్టు అయ్యారు.

అధిక ధరలకు, ఆహార కొరతకు గోధుమ టోకు వ్యాపారం అమలులో తూట్లు పొడిచేందుకు ప్రధాన బాధ్యత వహించాల్సిన కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖవున్న "కృషిభవన్" అష్టదిగ్బంధనం చేయబడింది.

ఈ ఘెరావ్ కార్యక్రమంలో పాల్గొన్న కమ్యూనిస్టుపార్టీ యితర ప్రజా సంఘాల కార్యకర్తలను అభినందిస్తున్నాం. తిండిదొంగలను, బ్లాక్ మార్కెట్టుదారులను వదలివేసి ప్రజా సంక్షేమాలకై జరిగే పోరాటాల్లో పాల్గొనేవారిని అరెస్టు చేయడం ఏ మాత్రం క్షంతవ్యం కాదు. వెంటనే వారిని విడుదల చేయాలి. వారిపై మోపిన వివిధ రకాల కేసులను ఎత్తివేయాలి.

బియ్యం టోకు వ్యాపారం స్వాధీనం పథకాన్ని హాయిదా పేరిట బుట్ట దాఖలా చేసేందుకు జరిగిన కుట్రలో భాగస్వాములైన వ్యవసాయ మంత్రులు తక్షణం రాజీనామా చేయాలి. ఈ విద్రోహ చర్యలకు సహాయం చేసిన ఆహార మంత్రిత్వ శాఖలోని ఉద్యోగులను తొలగించి వారి స్థానే చిత్తశుద్ధి కల్గిన అధికారులను నియమించడం తక్షణం కేంద్ర ప్రభుత్వం చేయాల్సిన పని.

బియ్యం టోకువ్యాపారం తక్షణం స్వాధీనంచేసుకోవడంతో పాటు అన్ని రకాల ఆహారధాన్యాల టోకువ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవడం, దేశరక్షణ నిబంధనలక్రింద అత్యవసర వస్తువుల ధరలు నిర్ణయించి, చౌకడిపోల ద్వారా పంపిణీ చేయించడం, కల్తీ వ్యాపారులను కఠినంగా శిక్షించడం తదితర డిమాండ్ల సాధనకు యింకా విస్తృత రూపంలో దేశవ్యాపితంగా వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు, శక్తులు నిర్వహించే మహోద్యమంలో ఈ నెల 27 న ఘెరావ్, ప్రదర్శనలతో కూడిన ప్రత్యక్ష కార్యాచరణ మరో మెట్టుగా వుండగలదు.

పలు ప్రాంతాలలో ఘెరావో, ప్రదర్శనలు

విజయవాడ, సెప్టెంబరు 28

ఆహార ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 27 న ప్రభుత్వ కార్యాలయాలను ఘెరావ్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజాసంఘాలు యిచ్చిన పిలుపు మేరకు నిన్న పలు ప్రాంతాలలో ఘెరావ్ జరిపిన వార్తలు "విశాలాంధ్ర" కార్యాలయానికి అందుతున్నాయి.

తెనాలిలో

నేదిరక్కడ కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు నుండి ప్రదర్శనగా వెళ్ళి ఆర్. డి. వోను ఘెరావ్ చేశారు. ఒక మెమొరాండాన్ని సమర్పించారు. దానికి సమాధానమిస్తూ ఆయన తాలూకాలో దురూరు 5 గ్రామాలలో చౌక దరల దుకాణాలు ఏర్పరచడం జరుగుతుందని, రంజాన్ పండుగకు ముస్లిమ్‌లకు ప్రత్యేకంగా గోదుమలను యివ్వడం జరుగుతుందని అన్నారు. చౌకధరల దుకాణాలకు సరఫరా చేయబడుతున్న బియ్యం నాణ్యత పరీక్షించేందుకు, పరైన బియ్యం సరఫరా చేసేందుకు చర్యలీయత్నం ఉన్న బియ్యం బయటకు తన నిస్సహాయత వ్యక్తం చేశారు.

మచిలీపట్నంలో

మచిలీపట్నంలో నేడు 600 మందికిపైగా పేద ప్రజలు కలెక్టర్ కార్యాలయంవద్ద డి. ఆర్. ఓ. ను ఘెరావ్ చేశారు.

నెలకు 50 కిలోల చొప్పున బియ్యం చౌక డిపోలద్వారా అమ్మడానికి వెంటనే అందరికీ కార్డులు మంజూరు చేయాలని ప్రదర్శకులు డిమాండ్ చేశారు. గ్రామాలలో డిపోలు ఏర్పాటుచేసే విషయమై కృషి చేయగలనని డి. ఆర్. ఓ వాగ్దానం చేశారు.

ఘెరావ్‌కుముందు ప్రదర్శనలో వంద మందికిపైగా మహిళలతోబాటుగా పెద్ద సంఖ్యలో వ్యవసాయ కార్మికులుపాల్గొన్నారు. దివితాలూకా, మంగళాపురం, మాజేరు, విదుమోలు, బందరు, పెడన, కప్పలదొడ్డి, పోలంపల్లంనుండి పేదప్రజలు ప్రదర్శనలో పాల్గొన్నారు.

జిల్లాకమ్యూనిస్టు నాయకులు శ్రీ మోదుమూడి శ్రీ హరిరావు, జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ కాదుమూరు దేవసుందరరావు, దివితాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ దోనేపూడి దత్తు, బందరు తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ మెట్ల వీరయ్య, శ్రీ సుబ్బారావు, బందరు తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ బళ్ళ పకీరు, తాలూకా యువజన విద్యార్థినాయకులు శ్రీయుతులు రాజారావు, హరిబాబు ప్రభృతులు నాయకత్వం వహించారు.

నర్సరావుపేటలో

నర్సరావుపేట, సెప్టెంబరు 27

నర్సరావుపేటలో కమ్యూనిస్టుపార్టీయితర ప్రజా సంఘాల నాయకత్వాన వెయ్యి మంది పన్నకాటు రైతులు, వ్యవసాయ కార్మికులు, యువకులు, నేడు ప్రదర్శన జరిపారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మందపాటి నాగిరెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీ పోపూరి బ్రహ్మానందం, చిలుకలూరిపేట, నర్సరావుపేట ఏరియా పార్టీ కార్యదర్శులు శ్రీ కరణం నరసింగరావు, శ్రీ షేక్ బుడే సాహెబ్, విద్యార్థి యువజన నాయకులు శ్రీయుతులు కోటేశ్వరరావు, ఆంజనేయులు, నారాయణ, బాబూరావు, గోపాల్, భానుప్రభృతులు నాయకత్వం వహించారు.

అనంతరం పల్నాడు బస్టాండ్‌వద్ద శ్రీ పి. హెచ్. ఎల్. కాంతారావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ యుతులు మందపాటి నాగిరెడ్డి, పోపూరి బ్రహ్మానందంలు ప్రసంగిస్తూ ఎరువుల సబ్సిడీ వ్యవసాయదారులకు జరుపుతున్న అవకతవకలను తీవ్రంగా విమర్శించారు. అభివృద్ధి నిరోధక శక్తులు దోపిడీవర్గాలు, భూస్వాములు రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారని అయితే వారి కుట్రలు సాగబోవని ఉద్ఘాటించారు.

పశ్చిమ బెంగాల్‌లో

(విశాలాంధ్ర ప్రత్యేకరి)

కలకత్తా, సెప్టెంబర్ 27

పశ్చిమ బెంగాల్‌లో అన్ని సచివాలయ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, సబ్‌డివిజనల్ కోర్టులు, ఆహారసరఫరా అధికారుల బి. డి. ఓ లు తదితర అధికారులను నేడు వేలాదిమంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు ఘెరావ్‌లు చేశారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సభ్యులు, పార్టీ శాసనసభ్యులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు వివిధ ప్రదేశాలలో కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

రాష్ట్రసమితి కార్యదర్శి శ్రీ గోపాల్ బెనర్జీ మిడ్నాపూరు జిల్లాలో ఒకచోట కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

శాసనసభలో కమ్యూనిస్టుపక్ష నాయకులు, రాష్ట్ర కిసాన్‌సభ అధ్యక్షులు శ్రీ విశ్వనాథముఖర్జీ మిడ్నాపూర్‌జిల్లాలో కార్యాచరణకు నాయకత్వం వహించగా, బి. ఎ. టి. యు. సి అధ్యక్షులు మహ్మద్ ఎలియాస్, హౌరాజిల్లాలో ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

కలకత్తాలో

కలకత్తాలో జిల్లా కమ్యూనిస్టు సమితి నాయకత్వాన వేలాది మంది కార్యకర్తలు ఉత్సాహంగా బయల్దేరి షాహిద్ మినార్ వైపు దాన్ నుండి రైడర్స్ బిల్డింగ్‌కు బయల్దేరారు. అయితే దారిలో లాల్ బజార్ పోలీసు కార్యాలయం వద్ద పోలీసులు నిలువుపరిశారు.

కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి సభ్యులు శ్రీ అజయ్‌దాస్‌గుప్తా, జిల్లా సమితి కార్యదర్శి శ్రీ సుశీల్ చక్రవర్తి, శ్రీయుతులు మోని సన్యాల్‌సాదన్, అయాచి మజీకోస్, కమూలాపతిరాయ్‌లతో కూడిన ప్రతినిధివర్గం సచివాలయం వద్దకు వెళ్ళి మెమొరాండం సమర్పించింది.

రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ తరుణ్ కాంతిఘోష్, పునరావాస మంత్రి శ్రీ సంతోష్‌రాయ్‌లకు 12 డిమాండ్ల పత్రాన్ని వారు అందచేశారు.

24 పరగణాలలో

24 పరగణాల జిల్లాలోని మూడు సబ్‌డివిజనల్ కోర్టులు, 14 బ్లాక్ కార్యాలయాల వద్ద ప్రదర్శనలు, ఘెరావ్‌లు జరిగాయి.

బ్యారక్‌పూర్ కోర్టులో వెయ్యిమంది పైగా కార్యకర్తలు ప్రదేశించడంతో పని నిల్చిపోయింది. సాదన్‌చేన్ చిత్తిలోన్, శిబ్రాపుట్టాచార్య [సం. ఎల్. ఎ) కరీంఘోష్ (ఎం. ఎల్. ఎ.)లు ఎస్. డి. ఓ. ను కలుసుకుని మెమొరాండాలు సమర్పించారు.

హౌరా జిల్లాలో

హౌరాజిల్లాలో 2 వేలమంది పేదప్రజలు పందలాచిముస్లిం మహిళలతోసహా మొహమ్మద్ ఎలియాస్, శాసనసభ్యులు శ్రీ యాలిఅన్సార్ నాయకత్వాన పెద్ద ప్రదర్శన జరిపారు,

మంగుళూరులో 600 మంది అరెస్టు

బెంగుళూరు, సెప్టెంబరు 27

మంగుళూరులో నేడు 600 మందికిపైగా కమ్యూనిస్టు కార్యకర్తలు డిప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని ఘెరావ్ చేసి అరెస్టయారు.

మైసూరు రాష్ట్రంలో అనేకచోట్ల కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ప్రదర్శనలు జరిగాయి.

బీహారులో

పాట్నా, సెప్టెంబరు 27

బీహారులో మొత్తం 29 జిల్లాలలోను సత్యాగ్రహాలు, ప్రదర్శనలు జరిపినట్లు పాట్నాలో పార్టీ కార్యాలయం ప్రకటించింది.

ఘెరావో కై 18కిలోమీటర్ల నడక

ధార్వార్, సెప్టెంబరు 27

ధార్వార్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని ఘెరావ్ చేయడానికి భారత కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు దాదాపు 100 మంది 18 కిలోమీటర్ల కాలినడకన యిక్కడికి వచ్చారని ఏ. టి. ఐ. వార్తా సంస్థ తెలుపుతోంది.

కార్యకర్తల ప్రతినిధివర్గాన్ని డిప్యూటీ కమిషనర్ శ్రీ ఏ. డి. షెనాయ్ కలుసుకొని అదనంగా ఆహారధాన్యాలు అలంపేశయటానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు.

సభలు-సమావేశాలు

పత్నూత్ర పథకాన్ని గురించి చర్చించి, భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించడానికు గుంటూరుజిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఈనెల 30 వ తేదీ (ఆదివారం) తెనాలి మారీసు పేట కాంగ్రెస్ కార్యాలయంలో జరుగుతుందని జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జువుల సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెల్పారు.

గుంటూరులో శాంతి సదస్సు

గుంటూరు, సెప్టెంబరు 21

గుంటూరుజిల్లా శాంతి సంప్రదాయ కమిటీ ఆధ్వర్యాన శాంతి సదస్సు నిన్నసాయంత్రం ఇస్కస్ కార్యాలయంపై జరిగింది. జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ డి. వి. అప్పారావు అధ్యక్షత వహించారు.

జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. అరుణ కుమార్ ప్రధాన అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.

అఖిల భారత శాంతి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీమతి పెరిన్ రమేష్‌చంద్రమాట్లాడుతూ అక్టోబరు 26 నుంచి 31 వరకు జరుగనున్న ప్రపంచ శాంతి మహాసభలు ఎన్నలేని ప్రాముఖ్యతను సంతరించుకున్నవని అంటూ ప్రపంచ శాంతి, యుద్ధ ప్రమాద నివారణలతోపాటు వలసతత్వ నిర్మూలన, రంగు వివక్షణ అంతం, వర్ధమాన దేశాల ఆర్థిక రాజకీయ సుస్థిరతంను సైతం చర్చింతనున్నవని అందుకే ప్రపంచం నలుదెసల నుంచి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో రానున్నారని తెలియచేశారు.

ప్రదర్శనంగా వివిధ దేశాలకు చెందిన ప్రభుత్వ, ప్రభుత్వేతర ప్రతినిధులు తమ వాణిని వినిపించనున్నారని, ఈ మహాసభ ప్రపంచ శాంతి శక్తుల మహాసభయని శ్రీమతి పెరిన్ రమేష్‌చంద్ర జ్ఞప్తిచేశారు.

ఆంధ్రప్రదేశ్ శాంతి సంప్రదాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పొన్నం వీరరాజు వచ్చి మాట్లాడుతూ యుద్ధ ప్రమాదాన్ని నివారించుటకు ఆయుధ బలంతోనే సాధ్యం కాదని, అంతకన్నా బలమైన ఆయుధం ప్రపంచ ప్రజాభిప్రాయమని, అందుకు ప్రత్యక్ష నిదర్శనం వియత్నామ్‌లో సామ్రాజ్యవాదుల ఘోరపరాజయమని తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘ అధ్యక్షులు శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో పెట్టుబడిదారీ విధానం, సామ్రాజ్యవాదాలను నిర్మూలించగలిగినప్పుడే యుద్ధ ప్రమాదాలు తొలగుతాయని స్పష్టీకరించారు.

శాంతి - సోషలిస్టు వ్యవస్థలోనే ఏర్పడుతుందని శ్రీ గంగినేని వివరించారు.

అనంతరం చిలీలో సైనికముఠా కుట్రను నిరసిస్తూ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీ బి.నాగార్జున ప్రతిపాదించిన తీర్మానాన్ని, మాస్కోలో అక్టోబరు 26నుంచి 31 వరకు జరుగనున్న ప్రపంచ శాంతి మహాసభలు విజయవంతం కావాలని గుంటూరుజిల్లా శాంతి సంప్రదాయ కమిటీ కార్యదర్శి శ్రీఅరుణ్ కుమార్ ప్రతిపాదించిన తీర్మానాన్ని సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది.

సదస్సు ప్రారంభంలో అకెండీ, పాబ్లో నెరూడా, సిఆసో, నజ్జార్ జహీర్, బూడా, మాతెంపాటి బాంధవ్యరావుగార్ల మరణాలకు సంతాపం ప్రకటిస్తూ వారి గౌరవార్థం కొన్నిక్షణాలు మౌనం పాటించారు.

ఇస్కస్ అధ్యక్షులు శ్రీ గోళ్ళమూడి నారాయణరావు వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

బార్ అసోసియేషన్

అంతకుముందు మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరు బార్ అసోసియేషన్‌లో జరిగిన సభలో శ్రీమతి పెరిన్ రమేష్‌చంద్ర ప్రసంగించారు.

ఈ సభకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి. హనుమన్ ప్రసాద్ స్వాగతంపలికి ఆహ్వానించారు. (పి. వి.)

గివీబిసాప్‌కు పలుదేశాల గుర్తింపు

బీరుట్ (లెబనాన్), సెప్టెంబరు 28

గత బుధవారం స్వతంత్ర రిపబ్లిక్‌గా ప్రకటించబడిన గివీ. బిసాప్ రిపబ్లిక్‌ను సిరియా గుర్తించింది.

గివీ. బిసాప్‌ను గుర్తిస్తూ సిరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ చేసిన ప్రకటనను డమాస్కస్ రేడియో ప్రసారం చేసింది.

లైబీరియా ప్రభుత్వం కూడా గివీ.బిసాప్ రిపబ్లిక్‌ను గుర్తించినట్లు ఘనోవియానుండి ఒక సందేశం అందింది.

నూతనంగా ఆవిర్భవించిన గివీ.బిసాప్ రిపబ్లిక్‌ను టాంజానియా గుర్తించినట్లు టాస్ తెలిపింది.

ప్రావ్దా హర్షం

మాస్కో, సెప్టెంబరు 27

గివీబిసావు రిపబ్లిక్ ఆవిర్భవించడం సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నేడు హర్షం తెలిపింది.

ఆఫ్రికా ప్రజల స్వాతంత్ర్య పోరాటాలు అంతిమ ఫలితంగా గివీబిసావు స్వతంత్ర రిపబ్లిక్‌గా అవతరించిందని ఆ పత్రిక పేర్కొన్నది.

ఇద్దరు వ్యోమగాములతో సోవియట్ చే సోయుజ్ ప్రయోగం

మాస్కో, సెప్టెంబరు 27

ఇద్దరు రోదసి యాత్రికులతోకూడిన వ్యోమనౌకను సోవియట్ యూనియన్ నేడు ప్రయోగించిందని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

భారత కాలమాన ప్రకారం నేటి సాయంత్రం 5.45 కు ఈ వ్యోమనౌక ప్రయోగించబడింది.

సోయుజ్-13 అనే యీ రోదసీ నౌకలో పైలెట్ కమాండర్ పావెల్ పోపోవిచ్, ఫ్లైట్ ఇంజినీర్ యూరి అర్టియుఖిన్‌లు ఉన్నారు.

వ్యోమ నౌకలోని యంత్రాలన్నీ సక్రమంగా పనిచేస్తున్నాయని వ్యోమగాములిద్దరూ ఉత్సాహంగా ఉన్నారని టాస్ తెలిపింది.

సోయుజ్ రెండు రోజులపాటు భూకక్ష్యలో పరిభ్రమిస్తుందని, మానవులతో కూడిన వ్యోమ నౌకలపై ప్రయోగాలలో యిది ఒకటని టాస్ తెలిపింది

సోవియట్ యూనియన్ రెండు సంవత్సరాల తరువాత తిరిగి మానవులతో కూడిన వ్యోమ నౌకను ప్రయోగించడం యిదే మొదటిసారి.

పాక్ ఖైదీలు

(1వ పేజీ తరువాయి)

ఉదయమే సరిహద్దు గస్తీ కేంద్రం ఎర్రక్కి మూడు కిలోమీటర్ల దూరంలోని అత్తారి రైల్వేస్టేషన్‌వద్ద అగింది.

రైల్వేస్టేషను నుండి వీరిని పైనిక వాహనాలలో తీసుకవచ్చి, వారిని భారత్-పాకిస్తాన్ మధ్య వున్న రెండు మీటర్ల వెడల్పు కల ఉభయ దేశాలకు సంబంధించిన భూమి గుండా నడిచి వెళ్ళడానికి ముందు వారికి అల్పాహారం పెట్టారు.

తర్వాత వారిని సరిగ్గా గం॥ 9-00 లకు విడిచి పెట్టడం ప్రారంభిస్తామని ప్రకటించారు. అలా ప్రకటించినప్పటికీ, అరగంట ముందుగానే వారిని విడిచిపెట్టడం ప్రారంభించారు.

ప్రత్యేకమంగా బంకలో నమోదైన ఎత్తుకుని వున్న సర్దార్ బేగం విడిచిపెట్టబడింది.

పాక్ యుద్ధ ఖైదీలు 20, 25 మందిలో కూడిన బ్యాచీలుగా విడిచిపెట్టబడ్డారు. సరిగ్గా మధ్యాహ్నం గం. 12 లు కాకముందే అందరినీ వంపివేయడం జరిగింది.

పాక్ యుద్ధ ఖైదీల తరలింపు కార్యక్రమం భారత కాలమానం ప్రకారం జరగాలా, లేక పాకిస్తాన్ కాలమానం ప్రకారం జరగాలా అనే వివాదం మూలంగా కొద్ది సేపు యుద్ధ ఖైదీలు విడుదల నిలిపి వేయబడింది.

నేడు విడిచిపెట్టబడిన వారిలో నిర్బంధంలో వుంచబడిన 178 మంది మహిళలు, 307 మంది పురుషులు, 858 మంది పిల్లలు వున్నారు.

విడిచి పెట్టబడిన యుద్ధఖైదీలకు, పౌరులకు పాకిస్తాన్ వైపునుండి వర్షపు సందడి గవర్నరు గులాం ముస్తఫాఖాన్, ముఖ్యమంత్రి ఎం.ఎం. జలీల్ స్వాగతయిచ్చారు.

బోగస్ కార్డుల బాధ్యత అధికార్లదే

షాపు డీలర్ల ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 28

బోగస్‌రేషన్ కార్డులుఉన్నవన్నటానికి సివిల్ సప్లయిస్‌శాఖ అధికారులేకారణమని ఆహార ధాన్యాల రేషన్‌షాపు డీలర్ల అసోసియేషన్ నేడు విమర్శించింది.

రాజకీయ నాయకులకోసం బస్తీ నాయకులకోసం సివిల్ సప్లయిస్ అధికారులకుకుమ్మక్కు అవటమే రేషన్ మోసాలకోణానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.

అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సుదర్శన్ మిశ్రా, ప్రధాన కార్యదర్శి శ్రీ అనిల్‌లు పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ గుడంబా షాపు మాదిరిగా మాకు కూడా షాపులకు రు. 400 నుండి రు. 600 వరకు మామూళ్ళు పోలీసు, సివిల్ సప్లయిస్, విమానాశ్రయ అధికారులకు చెల్లించవలసి వస్తున్నదనియన్నారు. దీనికి వస్తువిరోధంగా సివిల్ సప్లయిస్ అధికారులే స్వయంగా బోగస్ కార్డులను డీలర్లకు యిచ్చారని అన్నారు.

రేషన్‌షాపు డీలర్లందరు మంచివారు కాదని అంగీకరిస్తూ అధికారవర్గంలోని అవినీతియే వారు అవినీతిగా చేసేందుకు కారణమన్నారు.

ప్రభుత్వ విజ్ఞప్తిపై 63 వేల బోగస్ కార్డులను నాలుగోజోనలో రేషన్‌షాపు డీలర్లు వప్పగించారని వారు తెలిపారు. ఈ విధంగా చేసినా కూడా ప్రభుత్వం డీలర్లను బాధిస్తున్నదని ఆరోపించారు. 825 రేషన్ షాపు యజమానులు రాజీనామాలుచేసి అక్టోబర్ నెల కోటాను తీసుకోరాదని నిర్ణయించుకున్నారని తెలిపారు.

బోగస్ కార్డులకై షాపు డీలర్లను బాధించటం న్యాయంకాదన్నారు. అందుకై బోగస్ కార్డులను బయటపెట్టేందుకు కొత్త కార్డులమంజూర్వవలసిందిగా సూచించామన్నారు.

సచివాలయం వద్ద ధర్నా విఫలం

హైదరాబాద్, సెప్టెంబరు 28

పత్నూత్ర పథకానికి విరుద్ధంగా రాష్ట్ర సచివాలయముండు జనసంఘ్, తెలంగాణా ప్రజాసమితి, సోషలిస్టుపార్టీ నాయకులు, కార్యకర్తల ధర్నా నేడక్కడ విఫలమయింది.

మూడుదఫాలుగా టాక్సీలోవచ్చినమూడు పార్టీల నాయకులు సచివాలయం ముందు పత్నూత్ర పథకం కాగితాలను కాల్చివేయడానికి ప్రయత్నించగా వారిని పోలీసులు నిరోధించారు.

మొదటి దళం జనసంఘ నాయకులు శ్రీ తగన్‌లాల్ విజయవర్గీయ, రెండవదళం సోషలిస్టుపార్టీకి చెందిన శ్రీ నరసింహారెడ్డి, చివరిదళం తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు, శ్రీ సత్యనారాయణరెడ్డి సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ శీతల్‌సింగ్‌లస్కరిల నాయకత్వాన ధర్నాలో పాల్గొనడానికి టాక్సీలో సచివాలయంవద్దకు వచ్చారు.

శ్రీ శీతల్‌సింగ్‌లస్కరిని పోలీసులు అరెస్టు చేసిన వెంటనే అక్కడవున్న పత్రికా ప్రతినిధులు నుద్దేశించి నగరంలో అక్టోబర్ 1 వతేదీన నిర్వహించనున్నబంద్ ఉపసంహరించుకుంటున్నట్లు కేకలువేశారు. ఈ మూడు దళాల ధర్నా కార్యక్రమం ఐదు నిముషాలలోనే పూర్తయిపోయింది.

దాదాపు 30 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ముందు జాగ్రత్తగా పోలీసులు గట్టి బందోబస్తును సచివాలయం ముందు ఏర్పాటు చేశారు.

అరెస్టు చేసినవారిలో శ్రీ శీతల్‌సింగ్ లస్కరితోపాటు అరుగురికి బారంట్‌లు జారీచేసి జుడిషియల్ కస్టడీకి పంపారు. మిగతా వారిని విడుదల చేశారు.

బ్రహ్మానందరెడ్డి

[1 వ పేజీ తరువాయి]

హర్షణీయమన్నారు.

యతిరాజారావు పూర్తితోడ్పాటు

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కార్మికుల అధ్యక్షులు శ్రీ యస్. యతిరాజారావు పత్రికా సమావేశానికి తమ పూర్తి తోడ్పాటును ప్రకటించారు.

శ్రీయతి రాజారావు నేడు హైదరాబాద్‌లో ఒక ప్రకటన చేస్తూ వెనుకబడిన ప్రాంతాల త్వరితగతిని అభివృద్ధి చేయటమే అసలయిన సమస్య అని కేంద్ర, రాష్ట్ర నాయకులు గుర్తించటంహర్షణీయమన్నారు. కేంద్రం తన హామీకి కట్టుబడి సమానత్వ ప్రాతిపదికపై త్వరితగతిని ఆర్థికాభివృద్ధికి కేంద్రం సహకారం చేస్తుందనే విశ్వాసాన్ని ప్రకటించారు.

సర్వేను సమస్యల పరిష్కారానికి పరిపాలన ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపట్ల శ్రీ యతిరాజారావు హర్షం ప్రకటించారు.

బలహీనవర్గాల కాంగ్రెసుపోరాం కన్వీనర్ శ్రీ వి. యస్. శేఖర్ ఒక ప్రకటనచేస్తూ పత్నూత్ర పథకాన్ని బలపరచవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

జిల్లాలవారి రిక్రూట్‌మెంట్ ప్రజలందరికి న్యాయం చేకూరుస్తుందన్నారు.

రు. 200 కోట్ల కేటాయింపుకై విజ్ఞప్తి

గుంటూరుజిల్లా కాంగ్రెసు పోషిస్తున్న బంట్ కన్వీనర్ శ్రీ అనిపెట్టి కృష్ణారావు పత్రికాసంపట్ల హర్షం ప్రకటిస్తూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రు. 200 కోట్లు కేటాయించాలని కోరారు.

దూరసంస్కరణలను త్వరితంగా అమలు పరచవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పుతూ వెంటనే ప్రాతిపదిక ప్రభుత్వాన్ని పునరుద్ధరించాలన్నారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ల నిరాకరణ

తెలంగాణా సివిల్ అసిస్టెంట్ సర్జన్ల అసోసియేషన్ కార్యవర్గం నేడు హైదరాబాద్‌లో సమావేశమయి పత్నూత్ర పథకాన్ని తిరస్కరించింది.

తెలంగాణా ప్రజల కోర్కెలను పథకం తీర్చదని కార్యవర్గం పేర్కొన్నది.

తెలంగాణా ఎస్.జి.వోల ప్రదర్శన

హైదరాబాద్, సెప్టెంబరు 28

పత్నూత్ర పథకానికి నిరసనగా తెలంగాణా యస్. జి. వో యూనియన్ నాయకత్వాన జంటనగరాల్లో యస్. జి. ఓ. లు కొంత మంది నేటి ప్రాయంత్రం యిక్కడ పూరేగింపు జరిపారు.

శ్రీ రామకృష్ణారెడ్డి నాయకత్వనగల ఈ పూరేగింపు గన్‌పార్కునుండి ప్రారంభమై ఆంధ్ర సరస్వతీనిలయహాలుకు చేరుకుంది.

పూరేగింపులో ఎట్టి అవాంఛనీయతలనలు జరుగకుండా పోలీసు అధికార్లు పె

శ్రీ శైలం ప్రాజెక్టు పనుల పేరుతో

నాగార్జున సాగర్ నీటిమట్టం తగ్గింపు

రెండవ పంటకు నీటికొరత ప్రమాదం

(విశాలాంధ్ర విలేకరి)

హుజూర్‌నగర్, సెప్టెంబరు 27

నాగార్జునసాగర్ క్రెస్ట్‌గేట్సు నిర్మాణం పూర్తి కావడంతో ఈ సంవత్సరం ప్రాజెక్టులో నీటిమట్టం 572 అడుగుల వరకు వచ్చింది. ఆ మట్టం పెరగడం మూలంగా శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణపనులకు ఆటంకం కల్పిస్తుందంటూ సాగర్ డామ్ క్రెస్ట్‌గేట్సు లేపివేయడం జరిగింది. ఇది జరిగి ఇప్పటికి పదిరోజులైంది. ఈ పది రోజులలో ప్రాజెక్టు నీటిమట్టం 572 నుండి 580 కి పడిపోయిందని తెలుస్తూ వుంది. ఈ విషయం హుజూర్‌నగర్ వాటర్ రెగ్యులేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ధృవీకరించారు.

ప్రస్తుతం వర్షాల మూలంగా వచ్చే వరద లేమీ లేవు. మామూలుగా, వచ్చే ఇన్‌ఫ్లో మాత్రమే వుంది. ఆ స్థితిలో క్రెస్ట్‌గేట్సు ఇంకా ఎన్నిరోజులు లేపివుంచుతారో, నీటి మట్టం ఇంతెంతవరకు తగ్గిస్తారో ఎవ్వరికీ తెలియని విషయం. కాని, రెండవపంట వరికి నీరువుండదనీ, ఆరు తళ్ళకు (మెరక పంటలకు) ప్లాన్లు తయారవుతున్నవనీ తెలుస్తున్నది.

శ్రీశైలం ప్రాజెక్టు పనులకు ఆటంకం కలుగుతో సాగరు నీటినంతా సముద్రానికి వదిలేసి రెండవ పంటకు నీరులేదని ఇప్పుడప్పుడే ప్లానులు తయారు చేయడంలోని అంతర్యం ఏమైనా, చరిత్ర మాత్రం ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెద్ద ఎత్తున దెబ్బ తీయడమే అవుతుంది.

సాగర్ నీటిమట్టం శ్రీశైలం ప్రాజెక్టు పనులకు ఆటంకం కలిగించినా ఆ ఆటంకం పనులకు అడ్డురువరకు మాత్రమే వుంటుంది. డిశంబరులో సాగర్ నీటిమట్టం ఎలాగు తగ్గిపోతుంది. రెండుమాసాల కాలం శ్రీశైలం పనులు నిలవటంతో వచ్చే నష్టం కంటే ఆ చేడుతో సాగర్ నీటి మట్టాన్ని తగ్గించి రెండవ కాయ వరి సాగుకు నీరు లేకుండా చేయడం దేశ ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెద్ద ఎత్తున వక్రగొట్టి దేశానికి మరింత అరిష్టాన్ని తెచ్చిపెట్టుకోవడమే అవుతుంది.

తీవ్రమైన ఎడపుల కొరత మూలంగా ఈ సంవత్సరం తొలికాయ వరిపంటల దిగుబడి 20 నుండి 30శాతంతగ్గిపోయే ప్రమాదం నిర్వుడింది. ఇక రెండవకాయ వరిసాగుకు నీరు లేక పోతే ఆహార ధాన్యాల కొరత అధికం కావడమేగాక అయకట్టు రైతులు అధిక ఆర్థిక నష్టాలకు గురౌతారు.

గత రెండు మూడు సంవత్సరాలలో రెండవకాయలో నీటి ఎద్దడి సంభవించిన రైతులు క్రెస్ట్‌గేట్సు దిగిండడంతో రెండవ పంటకు నీటి ఎద్దడి బాధలుండవని ఆశ, విశ్వాసాలతో వున్నారు. కాని, క్రెస్ట్‌గేట్సు లేపి నీటిమట్టం తగ్గిస్తున్న వార్తలు విని రైతాంగం తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే తోక్యం చేసుకొని క్రెస్ట్‌గేట్సు మూయించాలని కోరుతున్నారు.

భీమవరంలో ఇంటర్ సీట్లుకై రద్దీ

భీమవరం, సెప్టెంబరు 27

భీమవరంలో జూనియర్ ఇంటర్ తరగతులోవున్న సీట్లరద్దీ ఎక్కువగా వుంది. కాలేజీ ప్రాంగణాల్లో అనేక వందలమంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడిగాపులు కాస్తున్నారు.

ఈ పరిస్థితుల్లో డి. యన్. ఆర్. కాలేజీ మేనేజిమెంటుఆదనంగా 4 ఇంటర్ తరగతులు ప్రవేశపెట్టడానికి అనుమతి నివ్వాలని విద్యా శాఖాధికారులను కోరినట్లు, యింతవరకు ఎటువంటి అనుమతి రానట్లు తెలుస్తున్నది.

హెచ్చు శాతం మార్కులు వచ్చిన విద్యార్థులకు కూడా సీట్లు దొరకుతాయో, లేదో అన్న భయం ఏర్పడింది. (వి. వి.)

రైతు సంఘం కేంద్రకమిటీ

భటిండా, సెప్టెంబరు 27

ఇటీవల ఇక్కడ ముగిసిన అఖిలభారత రైతుసంఘ మహాసభ 37 మందితో కేంద్ర కమిటీని ఎన్నుకుంది.

అధ్యక్షులు డాక్టర్ జెడ్. ఎ. అహ్మద్, ఉపాధ్యక్షులు శ్రీయుతులు విశ్వనాథ ముఖర్జీ, వై.వి. కృష్ణారావు, భోగేంద్రఝా, నర్దూ పాండే, ఇ. గోపాలకృష్ణమేనన్, బోగేందర్‌సింగ్‌లోగా.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రదేవ్‌సింహ్, సహాయ కార్యదర్శులుగా శ్రీ వి. కె. మూర్తి ఠక్కర్, శ్రీ చట్టోమర్‌వైద్.

కేంద్ర కమిటీలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ నాయకులు శ్రీ నిహెచ్. రాజేశ్వరరావు, శ్రీ పి. వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆరోగ్య పోషణలో ఐరన్ పాత్ర

బొంబాయి, సెప్టెంబరు 27

భారతదేశంలో ప్రజల శారీరక బలహీనతకు, నిస్సత్తువకు తినే ఆహారపదార్థాలలో తగినంత ఐరన్ లేకపోవడమే ప్రధాన కారణం. మన దేశంలోని ప్రజలు పిలుపిస్తు, ప్రొటీన్ల ప్రాధాన్యతను గుర్తించి నవ్వటికీ ఐరన్‌వంటి అవిశాల ప్రాధాన్యతను గురించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడ్డంలో అది నిర్వహించే ముఖ్యపాత్రను గురించి వారికి తెలియజేయకపోవడం విచారకరం.

తలి దండ్రులకు, పిల్లలకు యిందుకు సంబంధించిన వివరాలు తెలియజేసేందుకై పార్కు-డేవిస్ కంపెనీ ఒక అతర్జాతీయమైన పుస్తకాన్ని ప్రచురించింది. మానవ శరీరంలో ఐరన్ నిర్వహించే పాత్ర కథారూపంలో వివరించబడింది.

ఐరన్‌వంటి పుష్టికర పదార్థాలపై పార్కు-డేవిస్ కంపెనీ పుస్తకాలు ప్రచురించడం యిదే ప్రథమం. ప్రతి ఫెర్రజార్ బాటిల్‌కోనూ యీ పుస్తకం ఉచితంగా యివ్వబడుతుంది.

ఐ. ఎన్. ఏ. లో పని చేసినవారికి పెన్షన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26

ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐ.ఎన్.ఏ.)లో పనిచేసిన 2000మందికి, స్వాతంత్ర్యయోధులకిచ్చే పెన్షన్ మంజూరు చేశారు.

పెన్షన్‌కోసం దరఖాస్తు పెట్టుకున్న మరో 7 వేల మంది (ఐ. ఎన్. ఏ. మాజీ సిబ్బంది) విషయమై పరిశీలన జరపడానికి కేంద్ర ప్రభుత్వం సబ్ కమిటీని ఏర్పాటు చేసిందని సరవరా మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ ఢిల్లీలో వెల్లడించారు.

45 లక్షల టన్నుల క్రూడాయిలు సరఫరా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

భారతదేశానికి బిలియన్ 45 లక్షల టన్నుల క్రూడాయిలు సరఫరా చేయనున్నట్లు నేడిక్కడ అధికారపూర్వకంగా తెలియజేయబడింది.

1976 వ సంవత్సరం పూర్తికాకుండానే, ఉభయ దేశాలమధ్య జరిగిన ఒప్పందం ప్రకారం క్రూడాయిలు పూర్తిగా సరఫరా చేయబడుతుంది.

భారత ఆయిల్ కార్పొరేషన్, బిలియా జాతీయ నూనె కంపెనీ సెప్టెంబరు 22వతేదీన ఒప్పందంపై సంతకాలు చేశాయి.

పెట్రోలుధర పెరుగుదలవల్ల ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు నష్టం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

పెట్రోలు ధరలు పెరుగుదల, విమాన సర్వీసులలో ఎక్కువగా సంభవిస్తున్న అంతరాయాలవల్ల ఇండియన్ ఎయిర్‌లైన్స్ లాభాలు బాగా దెబ్బతినిపోయాయి 1973 జూలైలో ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు రు. 45.14 లక్షలు నష్టం వచ్చింది. తొగర సంపాదించిన లాభాలను కూడా యిప్పుడు వచ్చిన నష్టం తుడిచిపెట్టింది.

పర్యవసానంగా ఇండియన్ ఎయిర్‌లైన్స్ 14 సర్వీసులను తగ్గించుకోవలసి వచ్చింది. గత నాలుగు నెలలలోను ఐదు సర్వీసులలో విమానాల ట్రిప్పుల సంఖ్య తగ్గించవలసి వచ్చింది. మే 31వ తేదీన 787 బోయింగ్ విమానం ఒక కారవెల్లే విమానం, యిటీవల ఎస్.27 విమానం ప్రమాదానికి గురైనందున, ఆ విధంగా ట్రిప్పుల సంఖ్య తగ్గించవలసిన స్థితి ఏర్పడింది. కొద్ది రోజుల క్రితం ఆఫ్రో విమానాలను సర్వీసులనుండి తొలగించినందువల్ల మరికొంత అంతరాయం ఏర్పడింది. ఆఫ్రో విమానాలను సర్వీసునుండి ఉపసంహరించినందువల్ల ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు రోజుకు రు. 75 వేలు నష్టం వస్తోంది.

జూన్ 11 వ తేదీనుండే పెట్రోలు ధరలు పెరిగిపోయినందువల్ల, విమానాల నిర్వహణ ఖర్చులు పెద్దమొత్తాన పెరిగిపోయాయి. నెలకు ఏడెనిమిది లక్షల వ్యయం పెరిగిపోయింది.

అయితే ఎక్కువ లోడ్‌ను రాబట్టడం ఎయిర్‌లైన్స్ సాధించిన విజయం. జూలైలో. ఇండియన్ ఎయిర్‌లైన్స్ రవాణా చేసిన సరుకుల మొత్తం బరువు 68.5 శాతానికి పెరిగింది. బడ్జెటులో వేసిన అంచనాల కంటే, 8 శాతం ఎక్కువ.

రాజస్థాన్ ఎడారిలో పంటలు!

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24

రాజస్థాన్ ఎడారి భూమిని సాగుకు లాయకీగా చేసే బృహత్పథకం సాగుతోంది. కేంద్ర ఎరిడ్‌జోన్ రిసర్చ్ సంస్థ ఇందులో కృషి చేస్తున్నది. రాజస్థాన్ నుండి ఆంధ్రప్రదేశ్ వరకు దేశంలో అనేకచోట్ల పంటకు పనికి రాని భూములను సాగుకు లాయకీగా చేసేందుకు మార్గాలను గురించి యీ సంస్థ కృషి చేస్తున్నది.

రాజస్థాన్ ఎడారిలోని 55 వేల చదరపు కిలో మీటర్ల ప్రాంతాన్ని యీ సంస్థ సర్వే చేసింది.

భూగర్భ జలాలను బయటకు తీసేందుకు మార్గాలను రూపొందించింది.

ఈ ప్రాంతాలలో వుండే లక్షలాది ప్రజల జీవన పరిస్థితి అత్యంత దుర్భరంగా ఉంది. గ్రామాల్లో త్రాగునీరు జీవితం దూర ప్రాంతాల నుండి నీళ్ళు మోసుకురావడం తోనే సరిపోతున్నది. ఇక్కడ నివసిస్తున్న వారిలో అత్యధికులు సంచార తెగలకు చెందిన వారు.

29 రకాల కొత్త గోధుమ వంగడాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

దేశంలోని వివిధ వ్యావసాయిక వాతావరణాలకు తట్టుకొని నిలబడగల్గే 29 రకాల గోధుమ వంగడాల్ని గోధుమ రిసెర్చి శాస్త్రజ్ఞులు కనుగొనగల్గారు.

పంజాబ్, యు. పి, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ పరిశోధన సంస్థ వారిని అభివృద్ధి పర్చాయి.

జపాన్ ప్రధాని యూరప్ పర్యటన

టోకియో, సెప్టెంబరు 27

యూరప్ దేశాల్లో 14 రోజుల పర్యటనకై జపాన్ ప్రధానమంత్రి కకుయూ తనకాబినెట్ సభ్యులతో వెళ్ళారు.

చిలీ ప్రజలకు సంఘీభావం

రాజధాని ప్రముఖుల ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 27

నియంతృత్వం ఉక్కు పాదాల కింద నలిగిపోతున్న చిలీ ప్రజానీకానికి సంఘీభావం ప్రకటించాలని ప్రముఖ కార్మిక నాయకులు, రాజకీయవేత్తలు, రచయితలు, మాజీ మంత్రులు నేడిక్కడ విజ్ఞప్తిచేశారు.

అలెండీ ప్రభుత్వం రాజ్యాంగం బద్ధంగా ఎన్నికైనది. ఖనిజ సంపదను జాతీయం చేసింది. దున్నేవాడికే భూమి అనిచ్చి స్వాతంత్ర్యానికి పోరాడినవారికి బాటవేసినది వారన్నారు.

ప్రకటనపై శ్రీయుతులు శ్రీనివాసరెడ్డి, టి. అంజయ్య ఎస్. ఆర్. వెంకటేశం (మాజీమేయర్)మనోహర్‌లాల్ సచ్దేవా, రాంసుబ్బారావు,గులామయాద్దాని,కె.వి.సత్యనారాయణ, (న్యాయవాదులు) డా॥ రాజబహదూర్ గౌడ్, అమ్‌లోకరామ్, ఎ. రాములు (కార్మిక నాయకులు), అబిద్‌అలీ (సియాసత్ సంపాదకులు), సయిద్ రహ్మత్‌అలీ (శాసన సభ్యులు), శ్రీనివాస లాహోటి (ప్రజేశ్ శాంతి సంఘీభావ సంఘ ప్రధానకార్యదర్శి), రషీద్‌ఖాన్ (రచయిత. కవి), మార్కండేయ (ఇంటో జి. డి. ఆర్. స్నేహ సంఘ కార్యదర్శి) సంతకాలు చేశారు.

విప్లవ ప్రభుత్వంతో ఈజిప్ట్ దౌత్య సంబంధాలు

కైరో, సెప్టెంబరు 23

ఈజిప్టు ప్రభుత్వం నేడు దక్షిణ యెమన్ రాజధానిలో విప్లవ ప్రభుత్వంతో రాయబార స్థాయిలో దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకున్నదని మధ్యప్రాచ్య వార్తా సంస్థ తెలిపింది.

ప్రస్తుతం న్యూఢిల్లీలోని ఈజిప్టు దౌత్య కార్యాలయంలో పని చేస్తున్న అమీన్ హెల్మాని విప్లవ ప్రభుత్వ రాయబారిగా నియమించారు.

ఆగ్నూ కువ్యతిరేకంగా అటార్నీ సాక్ష్యం

వాషింగ్టన్, సెప్టెంబరు 26

అమెరికా ఉపాధ్యక్షుడు ఆగ్నూ లంచాలు తీసుకున్నట్లుఉన్న సాక్ష్యాధారాలనుగురువారం జ్యూరీకి వంపగలనని అటార్నీ జనరల్ రిచర్డ్‌సన్ గత రాత్రి వెల్లడించారు.

కోర్టుకో ప్రవేశము లేకుండా నేరుగా న్యాయాధికారితో ఒప్పందం చేసుకోవడానికి ఆగ్నూ జరిపిన చర్చలు విఫలమయ్యాయని ఆయన వెల్లడించారు. తన వ్యవహారంపై దర్యాప్తును పార్లమెంటు స్వయంగా చేపట్టాలని విజ్ఞప్తి చేస్తూ ఆగ్నూ ఒక లేఖ వ్రాశారు. రాష్ట్రాంగం మేరకు అధికారంలో ఉండగా పాల్పడిన నేరాలు తనపై జరగరాదన్నారు.

స్వంత రాష్ట్రమైన మేరీలాండ్‌లో కంట్రాక్టర్లనుండి తాను అందాలు పుచ్చుకున్నానన్న ఆరోపణలపై పార్లమెంటు గనక విచారణ జరిపితే పూర్తిగా సహకరింపగలనన్నారు.

నిక్సన్ - ఆగ్నూ భేటి

అధ్యక్షుడు నిక్సన్ నేడు ఆగ్నూతో చర్చించారు. ఆగ్నూ రాజీనామా ఇవ్వలేదనీ అలా యివ్వాలని నిక్సన్ కూడా అడగలేదని వైట్‌హౌస్ ప్రతినిధి చెప్పారు.

చర్చల అనంతరం నిక్సన్ అయనను ప్రశంసించారు. ఆగ్నూను అమాయకుడన వచ్చుననీ, అయన దేశాని కెంతో సేవ చేశారని పొగిడారు.

బంగ్లాదేశ్‌లో అవామీలీగ్ నాయకుని హత్య

ఢాకా, సెప్టెంబరు 27

ఉత్తర బంగ్లాదేశ్‌లోని పాబ్నా జిల్లాలో పాలకపార్టీ అవామీలీగ్ నాయకుడు రఫీకుర్ ఇస్లామ్‌ను యీ నెల 25 వ తేదీన కొందరు గుర్తు తెలియనివ్యక్తులు తుపాకితో కాల్చివంపినట్లు నేడిక్కడ అధికారికంగా అందిన సమాచారం ద్వారా తెలియవచ్చింది.

ఇస్లాం, కామర్కుండ్‌జాజా అవామీలీగ్ ఉపాధ్యక్షుడు, ఇ. ఎల్. ఐ, ఇ. యస్. యూనియన్ కమిటీ అధ్యక్షుడు ముగ్గురూ నుండి జమ్‌తరికి బోటులో వెడుతుండగా హంతకులు అయనపై దాడిచేసి, తుపాకి అయన తొలిన కాయాన్ని నదిలోకి త్రోసివేశారు.

పత్రికలవారి పట్ల పోలీసుల దుష్ప్రవర్తన

విచారణకై బీహారు గవర్నరు ఉత్తరువు

పాట్నా, సెప్టెంబరు 25

గవూర్ మంత్రివర్గంలోని 22 మంది కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారంచేసిన సందర్భంగా, పత్రికా విలేకరులు ఆ ఉత్సవాన్ని బహిష్కరించిన దృష్ట్యా స్థానిక పత్రికల వారిపట్ల పోలీసుల దుష్ప్రవర్తనపై విచారణ జరపవలసిందిగా బీహారు గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారే ఉత్తరువు చేశారు.

పత్రికా విలేకరులు చేసిన విజ్ఞాపనపట్ల రాష్ట్ర గవర్నరు విచారం వ్యక్తం చేశారనీ, మంత్రుల ప్రమాణస్వీకార ఉత్సవం సందర్భంగా ప్రజా సంబంధాల పత్రికావిలేకరులకు ఆహ్వానాలు పంపినప్పటికీ, కొందరికి ఎవరు ఎందుకు ఆహ్వానాలు అందకుండా చేశారో విచారణ జరపవలసిందిగా గవర్నరు ఉత్తర్వు జారీచేశారనీ గవర్నరు కార్యదర్శి నేటి మధ్యాహ్నం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

గవర్నరు యీ సమస్యను తీవ్రంగా తీసుకున్నారనీ, ఎట్టి పరిస్థితులలోను పత్రికల వారికి యిచ్చే ప్రశ్యేక హక్కులను తగ్గించరాదని గవర్నరు చెప్పినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

సగర సంఘంచే రాష్ట్రపతికి వినతిపత్రం

హైద్రాబాద్, సెప్టెంబరు 26

అఖిల భారత సగర (ఉప్పర) సంఘం ప్రతినిధివర్గం శ్రీ యం. ఆర్. అప్పారావు (ఎం. ఎల్. ఎ) నాయకత్వాన యిటీవల రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకొని వినతిపత్రాన్ని సమర్పించింది.

ఆ వినతి పత్రంలో 100 సగర కుటుంబాలున్న గ్రామాల్లో ఒక ఎలిమెంటరీ స్కూలు పెట్టాలని, విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేయాలని కోరారు.

వారి పిల్లలకు ఉచిత వైద్యసదుపాయం, హాస్టల్ వసతి కల్పించాలని, సగర కులాన్ని వెనుకబడిన కులాల జాబితాలో ప్రథమ స్థానం కల్పించాలని కోరారు.

రాష్ట్రంలో 32లక్షల మంది సగరకులస్తులుండగా 1శాతం మాత్రమే విద్యావంతులుగా వున్నారని ఆ వినతి పత్రంలో తెలిపారు.

శ్రీ చంద్ హత్య సందర్భంగా ఇద్దరి అరెస్టు

అదిలాబాద్, సెప్టెంబరు 25

అదిలాబాద్‌జిల్లా మామిడిగూడ గ్రామస్తులు రామాజీ, గోదం సాంబ అనే యిద్దరిని మహారాష్ట్రకు చెందిన శ్రీ చంద్ హత్యతో సంబంధం కలదనే అనుమానంపై నిన్న అదిలాబాద్ పోలీసులు అరెస్టుచేశారు.

జూలై నెలలో ఒకరోజు రాత్రి శ్రీ చంద్ పిప్పలదారినుండి తన గ్రామం వెళుతుండగా ఆయనను హత్యచేశారు. శ్రీ చంద్ భౌతిక కాయాన్ని ఆ రెండు గ్రామాల మధ్య ఒక ప్రదేశంలో పూడ్చిపెట్టారు అదిలాబాద్ పోలీసు యస్.ఐ. శ్రీ నిహెచ్. నారాయణ, యితర పోలీసు బృందంతో కలిసి నేర పరిశోధన చేస్తున్నారు. (వి. వి.)

రాయ్‌చూర్ గ్రామంలో ఇద్దరు వ్యక్తుల మృతి

ముఠాల మధ్య ఘర్షణలో

దూన్సీ, సెప్టెంబరు 27

బార్‌గాన్ జిల్లా బార్‌గాన్ పోలీసు స్టేషన్ క్రింద వున్న రాయచూర్ గ్రామంలో రెండు ముఠాలమధ్య జరిగిన ఘర్షణలో యిద్దరు వ్యక్తులు తుపాకి కాల్పులకు గురై మరణించారు.

ఈ సందర్భంగా 15 మందిని అరెస్టు చేశారు.

భీమడోలు చక్కెర ఫ్యాక్టరీకి నష్టంలేదట!

ఏలూరు, సెప్టెంబరు 25

పశ్చిమ గోదావరిజిల్లా భీమడోలు సహకార చక్కెర ఫ్యాక్టరీలో స్టీర్ ప్రాసెస్‌డ్ అప్పులు కూలిపోవడం వల్ల కొన్ని పత్రికలలో ప్రకటించినట్లు రు. 2 లక్షలు నష్టం రాలేదని, సొసైటీ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ తెలిపారు. సూర్యనారాయణ ఢిల్లీ నుండి నిన్ననే యిక్కడికి వచ్చారు.

ఈ భవన నిర్మాణం బాధ్యత యింకా భవన నిర్మాణ ఇంజనీర్లపైనే కలదనీ, అందుచేత యీ పొటనవల్ల ఫ్యాక్టరీకి ఎట్టి నష్టం సంభవించలేదనీ, ఇకముందు ఇటువంటి ప్రమాదాలు జరగవనీ తెలిపారు.

పాలకల్తీ నేరానికి రు. 1000 లు జరిమానా

బోలవరం, సెప్టెంబరు 27

పశ్చిమగోదావరిజిల్లా బోలవరం ఆసుపత్రికి ఆహార పదార్థాలు సరఫరా చేసే కంట్రాక్టరు యస్. వెంకూ సాహెబు పాలకల్తీచేసిన నేరానికి, రు. 1000/- లు జరిమానా విధింపబడింది. కొవ్వూరు ఫస్టుక్లాస్ అడిషనల్ మేజిస్ట్రేటు యీ నెల 22 వ తేదీన పై జరిమానా విధించారు. పోలీసు సబిన్‌స్పెక్టరు ఎం.వి. సత్యార్ కేసు పెట్టారు.

విద్యార్థినుల ప్రదర్శన

మీరట్, సెప్టెంబరు 26

గత సోమవారం 20 సంవత్సరాల కాలేజి విద్యార్థినిని కొంతమంది దుండగులు ఎత్తుకుపోయిన సంఘటన చదవస్కరించుకొని, అలాంటి దుర్మార్గుల నుండి రక్షణ కల్పించాలని డిమాండు చేస్తూ నేడు 4 వేల మంది స్థానిక పాఠశాలల, కళాశాల విద్యార్థినులు ప్రదర్శన జరిపారు.

ఎత్తుకొనిపోబడిన యువతి అచూకీ యింకా వరకు తెలియలేదు.

పోస్ట్ గ్రాడ్యుయేట్ల రెస్టారెంట్

కోటకొండ, సెప్టెంబర్ 26

ఉద్యోగం కోసం వెతికి వెతికి వేసారిన స్థానిక పోస్ట్‌గ్రాడ్యుయేట్ల బృందం యిటీవల "క్వీన్స్" అనే రెస్టారెంట్ ప్రారంభించింది.

నగర మేయర్ భరతన్ ఉదయం ప్రారంభోత్సవం చేశారు. హోటల్ నిర్వహిస్తున్న ఐదుగురు పోస్టుగ్రాడ్యుయేట్లు మొన్నటివరకూ ట్యుటోరియల్ కాలేజీ నడిపారు. "క్వీన్స్‌మ" విజయవంతంగా నడవగలిగితే కొచ్చిన్, త్రిచూర్ లలో కూడా యిలాంటివి ప్రారంభించాలని వారి సంకల్పం. వీరికి భాగస్వాములైన మరొక ఐదుగురు, నిర్వహణకు కావలసిన నిధులు సమకూర్చారు.

విశాఖలో బట్టల సోడాకై విజ్ఞప్తి

జిల్లా అధికారులకు రజకుల మెమొరాండం

విశాఖపట్టణం, సెప్టెంబరు 26

తమకు బట్టలసోడా, నీలిమందు, నూకలు చౌక ధరలకు యిప్పించవలసిందిగా కోరుతూ 8500 రజక కుటుంబాల తరఫున జిల్లా అధికారులకు మెమొరాండం సమర్పించాం. ఐదారుగురి పై నరుకులు మామూలు ధరలకు దొరకడం లేదనీ, బ్లాక్‌మార్కెట్‌లో రెట్టింపు ధరకు అమ్ముతున్నట్లు వారు తెలియజేశారు.

బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శన

విజయనగరం, సెప్టెంబరు 27

దేశ వ్యాపితంగా బ్యాంకు ఉద్యోగులు జరుపుకున్న అఖిల భారత వ్యతిరేక ఆందోళనలో భాగంగానే విజయనగరం బ్యాంకులో పనిచేసే మొత్తం (ప్రైవేట్ బ్యాంకు మినహా) ఉద్యోగులు ఈనెల 24 న ప్రదర్శన చేశారు.

భీమవరం మార్కెటింగ్ సొసైటీపై ఫిర్యాదు

భీమవరం, సెప్టెంబరు 27

భీమవరంలో మార్కెటింగ్ సొసైటీ కంట్రోల్ రేటుకు బట్టలు అమ్మకానికి ప్రకటించి, బట్టలు అమ్మడంలేదని, భీమవరం తాలూకా కమ్యూనిస్టు సమితి ఒక మెమొరాండాన్ని మార్కెటింగ్ సొసైటి డిప్యూటీ రైజిస్ట్రార్‌కు సమర్పించింది.

వీరు బట్టలను హెచ్చుధరలకు అమ్ముతున్నట్లు, గతంలో ఒకసారి హెచ్చుధరలపై అమ్ముతుండగా భీమవరం స్పెషల్ ఆఫీసరు పట్టుకున్న విషయం మెమొరాండంలో పేర్కొనబడింది.

సిద్దిపేటలో రిక్షా వర్కర్స్ సమావేశం

సిద్దిపేట, సెప్టెంబరు 15

మెదక్‌జిల్లా సిద్దిపేట రిక్షా వర్కర్స్ సమావేశం ఈనెల 9 న యిక్కడ శ్రీకిశోర్ కుమార్ అధ్యక్షతన జరిగింది.

సమావేశానికి మొత్తం 56 మంది హాజరయ్యారు. యూనియన్‌ను రిజిస్టరుచేయించుకోవటానికి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

యూనియన్‌కు ఈ క్రింది వారితో వర్కింగ్ కమిటీని ఎన్నుకున్నారు.

యం. నిరాజోద్దీన్(అధ్యక్షులు) శ్రీమద్దెల సుందరయ్య (ఉపాధ్యక్షులు), శ్రీ గాజుల బాలయ్య (కార్యదర్శి) శ్రీ యెర్ర చిన్న లింగం (కోశాధికారి) శ్రీయుతులు యెర్ర పెదలింగం, రాజగోపాల్‌పేట పాషా, సూరంపల్లి మల్లయ్య (సభ్యులు)

రాష్ట్ర ప్రభుత్వ కాంపౌండర్ల కార్యవర్గ తీర్మానం

రాజమండ్రి, సెప్టెంబరు 18

వందయతీనాథులో పనిచేసే కాంపౌండర్ల డిజిగ్నేషన్‌ను పార్మసిస్ట్ గ్రేడ్ II గా మార్చాలని ఈనెల 10 న యిక్కడ జరిగిన రాష్ట్ర ప్రభుత్వ కాంపౌండర్ల కార్యవర్గం తీర్మానించింది.

ఈ సమావేశం శ్రీ పి. ఎ. ఎస్. అదార్యుల అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ వానిరెడ్డి రామారావు యూనియన్ కార్యకలాపాలను వివరించారు.

ఆసుపత్రుల ప్రక్కనే క్వార్టర్సు నిర్మించాలనీ, యూనిఫారమ్, అలవెన్సు హెచ్చించాలని తదితర తీర్మానాలు చేసింది.

గుంటూరు పట్టణ మిఠాయిదార్ల సంఘం

గుంటూరు, సెప్టెంబరు 18

గుంటూరు పట్టణ మిఠాయిదార్ల సంఘ మహాసభ ఈనెల 16 వ యిక్కడ శ్రీ వడింపల్లి వెంకటలక్ష్మి నరసింహారావు వంతులు అధ్యక్షతన జరిగింది.

అధిక ధరలను నిరసిస్తూ మహాసభ ఒక తీర్మానం ఆమోదించింది. కార్యదర్శి నివేదికను గౌరవ కార్యదర్శి శ్రీ మన్నవ రమణారావు నివేదించగా, కార్యదర్శి శ్రీ పెద మాళ్ళ చినకోటి వీరయ్య జమాఖర్చులు తెలిపారు.

గౌరవాధ్యక్షులుగా శ్రీ వడింపల్లి వెంకట లక్ష్మినరసింహారావు వంతులు, గౌరవ కార్యదర్శిగా శ్రీ మన్నవ రమణారావు, అధ్యక్షులుగా శ్రీ కొత్త పిచ్చయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ క్షత్రి బాలాజీసింగ్, కార్యదర్శులుగా శ్రీ కటకం తమయ్య, శ్రీ పెదమాళ్ళ చినకోట వీరయ్య, కోశాధికారిగా శ్రీ లాలా కృష్ణన్ లాల్ మరో 11 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

మైసూర్‌నగరంలో కార్మిక ప్రదర్శన

మైసూరు, సెప్టెంబర్ 27

మైసూర్ సిల్కులోని వివిధ ఫ్యాక్టరీలకు చెందిన కార్మికులు నేడు అధికధరలకు, కృత్రిమ కొరతకు విరసనగా పెద్ద ప్రదర్శన జరిపారు.

అధికధరల వ్యతిరేక సంఘం ప్రదర్శనను నిర్వహించింది. స్థానిక రెవిన్యూ అధికారికి ప్రదర్శకులు మెమొరాండం యిచ్చారు. 18 రోజుల క్రితం ఆహార ఆందోళన సందర్భంగా పోలీసుల దాడులు, ఫీజు హక్కు స్వచ్ఛందతరగతులకన్నుకు మూసివేసిన కాలేజీలు ఈ రోజు తెరిచారు. పరిస్థితి మామూలుగా వున్నప్పటికీ సులకు జాగ్రత్తగా సిటీబసులు తిప్పడం లేదు.



ఇనిషియేటివ్స్, అసోసియేట్ ఎలక్ట్రికల్స్,
ఇ 1/20 సత్యనారాయణ, గుంటూరు

Educational

ANDHRA UNIVERSITY

NOTIFICATION

The University Colleges at Waltair, and the University Post-graduate Centre at Guntur reopened on 3rd September, 1973. Applications in the prescribed forms for admission to Arts, Science, Commerce, Law, Engineering and Technology Courses should be sent to the Principals concerned on or before 15th October, 1973. For each course, a separate application form should be used with separate registration fee. The forms can be had from the offices of the Principals of the respective University Colleges. Requisitions for forms by post should be sent separately for each course and should each be accompanied by a self addressed envelope (10"×5") with stamps worth Re. 0–75 paise affixed thereon.

COURSES OF STUDY :

I. University Colleges of Arts, Commerce & Law, Waltair

1. M. A. : History, Ancient Indian History and Archaeology, Mathematics, Philosophy, English, Hindi, Sanscrit, Telugu, Anthropology, Applied Economics, Economics, Politics, Public Administration, Psychology, Social Work and Sociology, Industrial Relations and Labour Welfare.
2. Bachelor of Library Science (B. L. Sc.).
3. M. Com., and M. B. A.,
4. B. L., B. G. L., and M. L.,
5. Diplomas in (i) Co-operation and Rural Studies, (ii) Play writing. (iii) Play Direction, (iv) Acting, (v) Hindi, (vi) Sanscrit, (vii) Russian, (viii) French, (ix) Kannada, and (x) Tamil.
6. M. A. in Education – with emphasis on Educational Technology, Management and Planning for Post-Graduates in Arts, Science or Commerce.

The B.G.L. Degree course and all the Diploma courses except that in Co-operation and Rural Studies are part time evening courses.

II University Colleges of Science and Technology, Waltair.

1. M. Sc.
   Applied Mathematics, Physics, Chemistry, Botany, Zoology, Geology, Nuclear Physics, Bio-Chemistry Geograpyh, Statistics and Human Genetics & Physical Anthropology.
2. Post M.Sc. Diploma

సింగరేణికి మకుటం మణుగూరు గనులు

రాష్ట్ర ప్రభుత్వ సహకారంపై ఆధారపడిన బొగ్గు నిక్షేపాలు

పారిశ్రామికంగా మనదేశం త్వరితగతిన పురోగమిస్తున్న దృష్ట్యా, పరిశ్రమల స్థాపనకు ముఖ్యావసరమైన బొగ్గును, ఐదవ పంచవర్ష ప్రణాళికాంతానికి 141 మిలియన్ టన్నుల మేరకు ఉత్పత్తి చేయాలని ప్రణాళికా సంఘం సూచించింది. విద్యుత్ కేంద్రాలు భారీ పరిశ్రమలు, రైల్వేల అభివృద్ధి యీ బొగ్గుపైనే ఆధారపడి వున్నాయనే విషయం మనందరకూ తెలిసినదే! మన రాష్ట్రంలోని సింగరేణి బొగ్గుగనులు ప్రస్తుతం సాలీనా ఉత్పత్తి చేస్తున్న ఐదు మిలియన్ టన్నుల బొగ్గును ఐదవ పంచవర్ష ప్రణాళికాంతానికి 12 మిలియన్ టన్నులకు పెంచాలని కేంద్రం ఆదేశించింది.

ఈ ఆదేశం ప్రకారం రానున్న ఆరేండ్లలో సింగరేణి అదనంగా ఏడు మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలన్న మాట! దీన్ని సాధించటం ఏమంత సులభమైన విషయం కాదనే మీమాంస కొన్ని వర్గాలలో కలగటం సహజమే, కాని సింగరేణి పరిపాలకులను స్పష్టంగా అవగాహన చేసుకునేవారికి, యీఅదనపు ఉత్పత్తిని సాధించటం మాత్రం కష్టమైన పనేమీ కాదనే విశ్వాసం తప్పక కలుగుతుంది.

సింగరేణి గనుల అధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టరు అయిన శ్రీ కె. ఐ. విద్యాసాగర్, గనుల జనరల్ మేనేజర్ శ్రీ వి. యల్. కర్వాండే తన సహచరుల సాంకేతిక విజ్ఞానంతో, సుదీర్ఘానుభవంతోనూ, సింగరేణిపై కేంద్రం మోపిన భారాన్ని భాధ్యతగల పద్ధతిలో నిర్వహించటానికి పట్టుదలతో కృషి చేయటం తప్పక కలుగుతుంది.

సింగరేణి వరిపరిధులను స్పష్టంగా అవగాహన చేసుకునేవారికి, యీఅదనపు ఉత్పత్తిని సాధించటం మాత్రం కష్టమైన పనియం కాదనే విశ్వాసం తప్పక కలుగుతుంది.

బొగ్గు డిమాండ్ పెరిగే సూచన

నిజం చెప్పాలంటే ప్రణాళిక వంటం దేశావసరాలనుగుర్చి బొగ్గు విషయంలో చేసిన అంచనాలు ఐదవ ప్రణాళికాంతానికి మరింతగా పెరిగే అవకాశాలున్నాయి. ఇందుకు ముఖ్య కారణం, జలవిద్యుత్ కేంద్రాల స్థానే, థర్మల్ పవర్ స్టేషన్లు స్థాపించాలనే కేంద్ర నిర్ణయంతోపాటు, డీజిల్ ఆయిల్ కొరతవలన తిరిగి కొన్ని రైళ్ళను బొగ్గుతో నడపాల్సిన అవసరం కలగటం మరియు విదేశాలపై 'క్రూడ్ ఆయిల్' సరఫరాకు ఆధారపడివున్న మన దేశం, క్రూడ్‌నుండి వచ్చే 'నాఫ్తా' నాదారంగా స్థాపించ దలచిన రసాయనిక ఎరువుల కర్మాగారాలను యిప్పుడు బొగ్గు ప్రాతిపదికపై నెలకొల్పాలనే నిర్ణయం మొదలైనది. దీనికితోడు యితర పరిశ్రమల మందికూడా బొగ్గుకు అత్యధిక 'గిరాకీ' వచ్చే అవకాశం వుంది. విన్న, మొన్నటి వరకు వినియోగదార్లకై అన్వేషణ జరిపిన బొగ్గు పంపిణీస్థానే యిప్పుడు వినియోగదార్లే బొగ్గు సరఫరాకై కాలికి చక్రాలు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పటలో అతిశయోక్తి లేదు.

బొగ్గు విలువ, మార్కెట్టులో విపరీతంగా పెరుగుతున్న సరఫరాన్ని జారవిడువకుండా సింగరేణి అధికారులు యీ గనుల విస్తరణకును రు. 80 కోట్ల వ్యయంతో ఒక బృహత్ ప్రణాళికను చేపట్టారు. ఇందుకుగాను కొత్తగూడెం, రామగుండం, బెల్లంపల్లి పరిసరాల్లో బొగ్గు నిధులకై ఆధునిక పద్ధతులద్వారా అన్వేషణ కార్యక్రమాలను ముమ్మరం చేశారు.

మణుగూరులో బొగ్గు నిక్షేపాలు

దక్షిణ భారతంలో 'బొగ్గు రాజధాని' అని పిలిపొందిన కొత్తగూడెంకు 60 కిలోమీటర్ల దూరంలో భద్రాచల క్షేత్రానికి దగ్గరావున గోదావరినది ఎడమఒడ్డున 'మణుగూరు' అనే కొత్త ప్రాంతంలో అపారమైన మేలిరకపు బొగ్గు నిదులున్నట్లు యీ అన్వేషణ కార్యక్రమాలవలన తేలింది. ఈ ప్రదేశంలో సుమారు 60 మిలియన్ టన్నులబొగ్గు నిధులున్నట్లు ధృవపడింది. భావి భూగర్భ కార్యక్రమాలు అమలు జరుపుటకు 'మణుగూరు' ఒక చక్కని అవకాశమని చెప్పుకోవచ్చు. ఇదే విధంగా రామగుండం పరిసరాల్లోని సారంగపల్లి, బెల్లంపల్లి సమీపంలోని 'గోలేటి' ప్రదేశాల్లో కూడా అనేక బొగ్గు నిదులున్నట్లు కనుగొనబడింది.

ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించటానికిగాను మూడంగాన మరో 25 గనులు త్రవ్వబడుతాయి.

అదనంగా దాదాపు మరో 40,000మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి ప్రతి కొత్తగని కనీసం 30 సంవత్సరములు పాటు నిరాటంకంగా బొగ్గు త్రవ్వేందుకు ఉపయోగపడే విధంగా రూపొందింపబడుతోంది.

కొత్తగనులు

ప్రస్తుత సంవత్సర కాలంలో - అంటే 1973-74 లో అరు కొత్తగనులు త్రవ్వుటకు నిర్ణయం తీసుకోబడింది వాటిలో నార్గొండని రామగుండంలోనూ కొత్తగూడెం, బెల్లంపల్లిలో ఒక్కొక్కటి చొప్పున త్రవ్వబడతాయి. ఆ మరుసటి సంవత్సరంలో (1974-75) మరో ఏడు కొత్తగనులను ప్రారంభిస్తారు. అవి, కొత్తగూడెం, బెల్లంపల్లి, యెల్లందులో ఒక్కొక్కటి చొప్పున రామగుండం, సింగరంలో రెండేసి చొప్పున వుంటాయి. మూడవ సంవత్సర కాలంలో 1975.76 లో మరో ఎనిమిది కొత్త గనులు వెలుస్తాయి. వీటిలో రామగుండంలో రెండు, రామకృష్ణాపురం, సింగారం, పారంగపల్లి, గోలేటి, మందమర్రి లింగాల, భద్రప్రాంతాలలో ఒక్కొక్కటి చొప్పున వుంటాయి. 1976-77 సంవత్సరాలలో కూడా మరో ఎనిమిది గనుల త్రవ్వకాలు ప్రారంభించనున్నారు. ఇందిసారంగపల్లిలో, రెండు, రామకృష్ణాపురంలో ఒకటి, గోలేటిలో రెండు, వార్దాలోయ, మంతెన, లింగాల, భద్రసింగారంలో ఒక్కొక్కటి చొప్పున వుంటాయి. 1977-78 సంవత్సరంలో అంటే పంచవర్ష ప్రణాళిక ఆఖరి సంవత్సరంలో మరో నాలుగు కొత్తగనుల త్రవ్వకాలు ప్రారంభించబడుతాయి. ఇవి, గొరిదేవిపేట, లింగాల, భద్ర ప్రాంతాలలో ఒక్కొక్కటి చొప్పున, వార్దాలోయ, మంతెనలో రెండు, పారంగపల్లి ప్రాంతం ఒకటి వుంటాయి.

సాలీనా 12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయటానికిగాను సింగరేణికి 48 మెగా.వా. విద్యుత్ అవసరంకాగలదనిఅంచనా ఇందులో, కొత్తగూడెం, రామగుండం, బెల్లంపల్లి పట్టణాలలో నెలకొల్పబడిన సింగరేణి స్వంత విద్యుత్ కేంద్రాల నుండి సాలీనా 26.7 మెగావాట్లు సరఫరా కాగలదు. మిగతా 21.3 మెగావాట్లు విద్యుత్‌ను రాష్ట్ర విద్యుత్‌బోర్డు నుండి తీసుకోబడుతుంది.

సింగరేణికి నిర్దేశించిన 120 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి స్థాయిలు చేరుకొన్నప్పుడు, సగానికి పైగా - అంటే 64 లక్షల టన్నుల మేరకు బొగ్గును దక్షిణ భారతంలో యిస్తున్నవి, యితరముండు స్థాపించబోయేవిద్యుత్ కేంద్రాలు వినియోగించుకుంటాయి. రైల్వేలు, సిమెంటు ఫ్యాక్టరీలు వెరో 12 లక్షల బొగ్గును వాడుకుంటాయి. ఇది గాక మన రాష్ట్రావసరాలకు 10 లక్షల టన్నులు, రాష్ట్రంలో స్థాపించబోయే రసాయనిక ఎరువుల కర్మాగారాలకు 8 లక్షల టన్నులు కేటాయింపబడింది. పేపరు, రెక్స్‌యోల్ మరియు పంచదార మిల్లులకు 5 లక్షల టన్నులు, రామగుండంలో సింగరేణి మేనేజ్ మెంటుచే స్థాపించబోయే 'లో టెంపరేచరు కార్బొనైజేషన్ ప్లాంటుకు' 8 లక్షల టన్నుల బొగ్గును కేటాయించబడింది. సింగరేణి స్వంత వాడకం 2 లక్షల టన్నులు మాత్రమే నని అంచనా వేయబడింది.

రైల్వేల సహకారం

ఇలా ఉత్పత్తి చేసిన బొగ్గును త్వరితగతిగాను, నిరాటంకంగాను వాడకందార్లకు అందచేయుటలో రైల్వేల సహకారం ముఖ్యావసరమైనది. అవసరమైనన్ని వ్యాగన్లు రైల్వేలు అందచేసినప్పుడే సింగరేణి భవిష్యత్ సుఖవంతమైనది కాగలదు. 1973-79 సంవత్సరం నాటికి సింగరేణి కాలరీస్‌కు రోజు ఒక్కింటికి 1,315 వ్యాగన్లు అవసరం కాగలవని అంచనా వేయబడింది. వాటిలో ఒక్క బెల్లంపల్లి, రామగుండం గనులకే రోజుకు 705 వ్యాగన్లు అవసరం వుంటుంది. కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు గనులకు రోజు ఒక్కింటికి 805 వ్యాగన్లు, గోలేటి, వార్దా గనులకు 125 వ్యాగన్లు అవసరం అని అంచనా వేయబడింది.

రాష్ట్రప్రభుత్వ సహకారం

సింగరేణి గనులకు ముఖ్యంగా ఖమ్మం జిల్లాకు మకుటాయ మానమైన మణుగూరు గనుల అభివృద్ధి రాష్ట్రప్రభుత్వం అందచేసే సహకారంపై ఆధారపడి వుంటుంది. యీ ప్రాంతానికి యిప్పుడు సరైన రహదారి లేదు. రద్దుమైన అడవుల ద్వారానూ, సాగుభూముల మధ్యనుండి మణుగూరుకు రోడ్డురవాణా సౌకర్యాలను రాష్ట్రప్రభుత్వం సత్వరం నిర్మించాలి. సింగరేణి యాజమాన్యం ఎంతోఉత్సాహంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. ఈ కార్యక్రమాలు సత్వరితాలు సత్వరం చేకూరాలంటే ముందుగా రాష్ట్రప్రభుత్వం తన వంతు బాధ్యతను నెరవేర్చాలి. అప్పుడే అందనాల మేరకు సింగరేణి ఉత్పత్తిని సాధించి, ఆంధ్రప్రదేశ్‌కు కీర్తి, ప్రతిష్టలు సాధించకలుగుతుంది.

గుంటూరుజిల్లా శాంతి, సంఘీభావ సదస్సులో ప్రసంగిస్తున్న శ్రీమతి పెరిన్ రమేశ్ చంద్ర: సదస్యులలో ఒక భాగం.

ఖమ్మంలో రిక్షా వర్కర్స్‌యూనియన్ పునరుద్ధరణ

శ్రీ సంగయ్య కన్వీనరుగా ఆర్గనైజింగ్ కమిటీ ఎన్నిక

ఖమ్మం, సెప్టెంబరు 25

ఖమ్మం పట్టణంలో గత కొంత కాలంగా నిస్తేజంగా వుండిపోయిన రిక్షా వర్కర్సు యూనియన్‌ను ఈ నెల 23 న తిరిగి పునర్జీవనం కొనిపించి శ్రీ యం. సంగయ్య కన్వీనరుగా ఒక ఆర్గనైజింగ్ కమిటీని ఎన్నుకున్నారు.

ఖమ్మం పట్టణ రిక్షా డ్రైవర్లు యీ నెల 23 వ తేదీనాడు "మాక్స్ భవన్"లో శ్రీ జి. సోమ్లా అధ్యక్షతన సమావేశమయ్యారు. కమ్యూనిస్టుపార్టీ ఉమ్మడిగావున్న సందర్భంలో యిప్పుడు రిక్షా వర్కర్సు యూనియన్ ఏర్పడి కార్మికుల హక్కులను సాధించడంలో కృషి సల్పింది. పార్టీ చీలిన తరువాత యీ సంఘాన్ని మార్క్సిస్టు పార్టీ నడిపినప్పటికీ ఇటీవల కాలంలో యీ సంఘం మరుగునపడి రిక్షా కార్మికులంతా చెల్లాచెదరై పోయారు. పటిష్టవంతమైన యూనియన్ లేకపోయేసరికి రిక్షా కార్మికులు అనేక కష్టాలకు గురయ్యారు. తమకు కలిగే ఇబ్బందులను గుర్తించి తిరిగి యూనియన్‌ను పునరుద్ధరించుకోవాలనే తలంపులోనే సమావేశమై ఒక ఆర్గనైజింగ్ కమిటీని వేసుకున్నారు.

ఇటీవల ఏర్పడిన కమిటీ సభ్యులతో రిక్షా కిరాయిలు లేక అస్తమానం కష్టపడినా కూడా తిండికే చాలక అర్ధాకలితో కాలం గడుపుతున్న యీ పరిస్థితిలో రిక్షా అద్దెలను యజమానులు పెంచడం చాలఅన్యాయమని తీర్మానించారు. దీంతో పాటు గా పట్టణంలో రిక్షా స్టాండ్‌లేని కారణంగా దీనికి మాటికి పోలీసుల దౌర్జన్యాలకు కూడా రిక్షా కార్మికులు గురౌతున్నారు. కాబట్టి పట్టణంలోని ముఖ్య పెంద్రల్లో రిక్షా స్టాండ్లు నిర్మించాలని, ఇండ్లులేని రిక్షాకార్మికులకు ఇండ్లస్థలాలు యివ్వాలని, పట్టణంలో చౌకదుకాణాల ద్వారా కిరోసిన్యాయం ఒక్కరూపాయకు అమ్మాలని, నిత్య జీవితావసర వస్తువుల ధరలు తగ్గించాలని, రిక్షా కార్మికులకు వ్యక్తిగత హామీపైన బ్యాంకు రుణాలు యివ్వాలని తీర్మానాలు గావించారు.

పట్టణంలో వున్న 5, 6 వందల మంది రిక్షా కార్మికులను సమీకరించి పటిష్టవంతమైన యూనియన్‌ను నడపాలని నిర్ణయించారు.

మరుగుదొడ్లు లేక యిబ్బందులు

కావలి, సెప్టెంబరు 18

కావలిలో బస్సుస్టాండు ప్రక్క వసువు లేటివారి వీధిలో సుమారు 40 కుటుంబాలు నివసిస్తున్నాయి. అంతా పేదవారు. పైగా వారికున్నవి 10 అంకణాలలోపు స్థలాలే. వాటిలో మరుగుదొడ్లు కట్టుకునే అవకాశం లేదు.

గతంలో ఇచ్చట జిల్లాపరిషత్‌వారి స్థలంలో పబ్లిక్ లెట్రిన్ ఉంటూ వచ్చింది. అది శిథిలమై పోయినప్పటి నుండి బస్సు స్టాండులోని మరుగుదొడ్డిని వీరు వాడుతున్నారు.

ఇటీవల మునిసిపాలిటీవారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండానే బస్సు స్టాండుకుగల దారులను మూసివేశారు.

ఇది యిట్లాఉండగా ఉన్న వరిపత్తు స్థలాన్ని కాస్తా ప్రైవేటు వ్యక్తులకు పట్టాలివ్వడానికి రెవెన్యూ అధికారులు చురుకుగా తర్యత్న తీసుకొంటున్నారు. దాదాపు 200 మంది ప్రజల సౌకర్యం విషయంలో యీ చురుకుదనం కనిపించడంలేదు.

లెట్రిన్ లేనందువల్ల కాము పడుతున్న బాధలను ప్రజలు మునిసిపల్ కమిషనరుకు, తహశీల్దారుకు తెలిపారు. కాని ఎవరూ బాధ్యతాయుతమైన హామీ యివ్వలేదు.

తిరుపతిలో ప్రెస్ క్లబ్ స్థలానికై విజ్ఞప్తి

తిరుపతి, సెప్టెంబర్ 18

తిరుపతి, కాళహస్తి పట్టణాల్లో, పత్రికా విలేకరులు యీనెల 14 న చిత్తూరుజిల్లా కలెక్టరును కలుసుకొని తిరుపతిలో ప్రెస్ క్లబ్‌కు స్థలం మంజూరుచేయవలసిందిగా కోరుతూ విజ్ఞప్తి సమర్పించారు.

విలేకరులకు గృహవసతిగా బోరబోక్కు జాగాను యిప్పించాల్సిందిగా కోరారు.

పామూరుతిరా యీ కోర్కెను పరిశీలించగలనని, అందుకు కొంత వ్యవధి కావాలని కలెక్టరు సమాధానమిచ్చారు.

50 గ్రామాలలో దొంగ నిల్వల వ్యతిరేక ఉద్యమం

తూ. గో. జి. వ్యవసాయ కార్మిక సంఘ నిర్ణయం

అంబాజీపేట, సెప్టెంబరు 26

జిల్లాలో 50 గ్రామాలలో దొంగనిల్వలు వెలికితీసే ఉద్యమం కొనసాగించాలనీ, 70 గ్రామాలలో కోతల తరుణంలో హెచ్చు కూలీ రేట్లకై ప్రచారం సాగించాలనీ, వ్యవసాయ కార్మిక సంఘ నిరిక్షణ గ్రామాలలో వ్యవసాయ కార్మికులచే కోతలద్వారా సంపుటిని సేకరించాలని, 28 నేల సంఘ సభ్యత్వాన్ని రెట్టింపుకావాలనీ అరుకు పూర్తిచేయాలని యిక్కడ ఈ నెల 21న సమావేశమైన తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యకర్తల సమావేశం తీర్మానించింది.

100 మంది ముఖ్య కార్యకర్తలు హాజరైన ఈ సమావేశానికి శ్రీ వీరిపూడి గణపతిరావు అధ్యక్షత వహించారు.

సమావేశంలోఖుల సజ్జాద్‌జహీర్, మాలెంపాటి బాలభాస్కరరావు, మాలకొండయ్య, ఉదయభాను, అప్పలస్వామి, బూరాడ సీతారామయ్యల మృతికి సంతాపం ప్రకటిస్తూ వారికి జోహార్లర్పించింది.

ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జల యల్లమందారెడ్డి దేశ రాజకీయాలు, ఆర్థిక పరిస్థితి, ప్రజాసంఘాల కదలికను ప్రస్తుత కర్తవ్యాలను వివరించారు.

వివిధ తాలూకాలలోని దొంగనిల్వలు వెలికితీత ఉద్యమ అనుభవాలను శ్రీయుతులు కె. వి. రాఘవులు, మేడిశెట్టి సత్యరాజు, చిట్టూడి చిన్న, దేవదానం, సూరన్న, గణపతిరావు, పెదపాటి వెంకట్రావులు, వెంకటస్వామి వివరించిన అనంతరం సమావేశంపై తీర్మానాలు చేసింది. తూర్పుగోదావరిజిల్లా వల్లంపల్లి గ్రామంలో జరిగిన దారుణ నిర్బంధ విధానాన్ని సమావేశం ఖండించింది.

కార్యదర్శి శ్రీ దేవదానం అభినందనలతో సమావేశం ముగిసింది.

వ్యవసాయ కార్మిక సంఘానికి పెండ్లి కానుక

కందుకూరు, సెప్టెంబరు 19

కందుకూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో ఈ నెల 18 న కలేటి గ్రామ కాపురస్తుడు శ్రీ కాటిశెట్టి కోటయ్య కుమారుడు శ్రీ ప్రకాశంకు, సాతనిగరబొట్లపాలెం గ్రామకాపురస్తుడు శ్రీ మిడసల అదెయ్య కుమార్తె అంతమ్మకు వివాహం జరిగిన సందర్భంగా తాలూకా వ్యవసాయ కార్మిక సంఘానికి రు. 5 కానుకగా యిచ్చారు.

తాడేపల్లిగూడెం బ్యాంక్ ఎంప్లాయీస్ కో ఆర్డినేషన్ కమిటీ

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 28

తాడేపల్లిగూడెం బ్యాంక్ ఎంప్లాయీస్ కోఆర్డినేషన్ కమిటీ తృతీయ వార్షికోత్సవం యీ నెల 23 న శ్రీ జె. వి. సత్యన్నారాయణరావు అధ్యక్షతన యిక్కడ జరిగింది.

సమావేశంలో ఆలిండియా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి శ్రీ ఎ. సుందరరావు, ఎ. ఎ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వి. యన్. కవర్తీ, ఇండియన్ బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. అప్పారావు, భీమవరం బ్యాంకు ఎంప్లాయీస్ కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు శ్రీ హైదర్ మొహినుద్దీన్, గుడివాడ బ్యాంకు ఎంప్లాయీస్ కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు శ్రీ యల్. సి. శంకర్రావు మాట్లాడారు.

నూతన కార్యవర్గం

కోఆర్డినేషన్ కమిటీకి శ్రీ జె. వి. సత్యనారాయణ అధ్యక్షులుగానూ, శ్రీ వి. యన్. జె. నరసింహారావు ఉపాధ్యక్షులుగానూ, శ్రీయల్.రామారావు కార్యదర్శిగానూ, శ్రీ ఎం. ఎ. రామమోహనరావు సహాయ కార్యదర్శిగానూ, శ్రీ పి. వెంకట రత్నం కోశాధికారిగానూ, మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులుగానూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పెసలు, పంచదార దొంగ రవాణా

తిరువూరు నుండి

తిరువూరు, సెప్టెంబరు 28

70 బస్తాల పెసలు, 8 బస్తాల పంచదారతో విజయవాడ వెళ్ళుతున్న (ఎ. పి. కె. 4632) లారీని ఈనెల 18 న తిరువూరులో అనుమానంపై జి. పి. ఓ. పట్టుకున్నారు.

పెద్దవరం గ్రామానికి చెందిన గద్దె నారాయణ, గద్దె వీరయ్య, జాన్పూరి తిమ్మయ్య పేర్లతో టి. ఎ. వ్రాయబడివుంది. సరుకును గుండా ఆంజనేయులు ఫ్యాక్టరీలో వుంచి లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వాస్తవానికి యీ సరుకు పై వస్తువులకు సంబంధించినదికాదని, సంకా నాగేశ్వరరావు, సంకా పుల్లయ్యలదనీ, ఇన్ వంటాక్సు తప్పించు కునేందుకు తమకు తోచిన రైతుల పేర్లతో టి. ఎ. బిల్లులు వ్రాసి యీ గ్రామాదికార్లను లోబరచుకొని సర్టిఫై చేయించుకొని విజయవాడ వంపుతున్నారని తెలిసింది. యిరువురు వర్తకులు పరారీలో వున్నారు.

తిరువూరులో పెక్కుమంది వర్తకులు ఇన్‌వంటాక్సు నుండి తప్పించుకునేందుకు యిలాంటి కుతంత్రాలు పన్నుతున్నారనేది బహిరంగ రహస్యమే.

చీరాలతాలూకారజక, నాయీబ్రాహ్మణుల సంయుక్త సమావేశం

చీరాల, సెప్టెంబరు 18

చీరాల తాలూకా నాయీ బ్రాహ్మణ, రజకుల సంయుక్త సమావేశం ఈ నెల 11 న చీరాల మున్సిపల్ పార్కులో శ్రీయుతులు బల్లి పల్లి బ్రహ్మయ్య పోలూరి సింగయ్యల అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి 400 మంది హాజరయ్యారు. సమావేశంలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కట్టా గౌరీనాదం, ఐ. ఎన్. టి. యు. సి. వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ బొగ్గల, అధ్యక్షుడు శ్రీ దొక్కా చిన వెంకయ్య, ఐలాండ్ శ్రీయుతులు శేళ్ళ భూషణం, కొప్పాల అక్కయ్య, ప్రకాశరావు పండేగ లివ్వారు. అనంతరం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ బార్లపూడి రాములు, కొర వృత్తిదార్ల తరపున శ్రీ సందూరి బ్రహ్మయ్య, రజకుల తరపున శ్రీ మండవం వెంకటేశ్వర్లుమాట్లాడారు. అనంతరం రెండు సంఘాలకు సహకార సంఘాలను స్థాపించుకొనుటకు 7 గురు చొప్పున కమిటీని ఎన్నుకున్నారు.

కుల, వృత్తిసంఘాలు వర్గ సంఘాలుగా మారి పీడిత ప్రజలతో చేయుకలిసి పోరాడి సమస్యలే సమస్యలు పరిష్కారమవుతాయని వక్తలు ఉద్ఘాటించారు.

హరిజనుల ఇండ్ల స్థలాలకు పట్టాలు

జమ్మలమడుగు, సెప్టెంబరు 19

కడపజిల్లా జమ్మలమడుగు తాలూకాయన్. ఉప్పలపాడు గ్రామ హరిజనులు 30 మందికి కుటుంబానికి 2 సెంట్ల భూమి చొప్పున సంచాయతీ సర్పంచ్ శ్రీ యం. దిద్దారెడ్డి గత ఆగస్టు 25 వ తేదీన పట్టాలు యిచ్చారు.

ఈ కార్యక్రమానికి రెవిన్యూ ఇనస్పెక్టరు శ్రీ రాజు, యువజనసంఘ కార్యదర్శి శ్రీ మద్దులేటిరెడ్డి హాజరైనారు.

రిక్షా కార్మిక సహకార సంఘానికి 200 రిక్షాలు

మంగళగిరిలో

మంగళగిరి, సెప్టెంబరు 26

మంగళగిరి పంచాయతీసమితి ఆవరణలో గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ కె. జయధారరెడ్డి యిటీవల రిక్షాకార్మిక సహకార సంఘానికి ప్రారంభోత్సవంచేసి 20 రిక్షాలు సంఘానికి అప్పగించారు.

ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు శ్రీ జి. గంగాధరరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ బాలభాస్కరరావు సంతాప సభ

—మంగళగిరిలో

మంగళగిరి, సెప్టెంబరు 28

మంగళగిరి పట్టణంలో యీ నెల 23 న శ్రీ షేక్ జీలాని అధ్యక్షతన కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు సంతాప సభ జరిగింది.

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చిమ్మన నాగభూషణం, కమ్యూనిస్టు ఉద్యమానికి శ్రీ భాస్కరరావు చేసిన సేవను వివరించారు. ఆయన కడు జోహార్లర్పిస్తూ ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానించారు.

నందిగామలో

నందిగామ తాలూకా అల్లూరులో తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సామినేని రామారావు అధ్యక్షతన ఈ నెల 22న మాలెంపాటి బాలభాస్కరరావు స్మారక సభ జరిగింది.

సభలో జిల్లా యువజనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సూర్యదేవర నాగేశ్వరరావు, శ్రీ రామారావు, శ్రీ జెల్లి ఏసోబు ప్రసంగించారు.

దిగవల్లి గ్రామశాఖచే

కృష్ణాజిల్లా నూజివీడుతాలూకా దిగవల్లి గ్రామకమ్యూనిస్టులాఖాసమావేశం ఈనెల17న శ్రీ సెనమెల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. మాలెంపాటి బాలభాస్కరరావు పీడిత ప్రజాసేవకానికి చేసిన సేవను శ్రీ తలసాని జగన్నాథరావు వివరించారు. ఆయన మృతివల్ల సమావేశం సంతాపం ప్రకటిస్తూ తీర్మానం ఆమోదించింది.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ యూనిట్

విజయవాడలో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ యూనిట్ ఈనెల 21 న శ్రీ పి. వరప్రసాదరావుఅధ్యక్షతనసమావేశమైతలిశెట్టి, నక్కా జహీర్, బాలభాస్కరరావు, బూరాడ సీతారామయ్య మృతివల్ల సంతాప ప్రకటించింది. బూరాడ సీతారామయ్య కుటుంబ సహాయ నిధికి ఒకరోజు వేతనం రు. 130 ప్రకటించింది.

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు, ప్రెస్ యూనియన్ నాయకులు శ్రీ బూరాడ సీతారామయ్యలకు జోహార్లర్పిస్తూ తిరువూరు పట్టణ కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం, మధిర తాలూకా మడుపల్లి గ్రామశాఖ సమావేశం, మధిర పట్టణ కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం, పెద్దపల్లి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం, గుడివాడ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ, పేపేరు శింగవరం గ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం, కొండాయిగూడెం గ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం, ఆంధ్రా సిమెంట్ కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్, రాజమండ్రి కిత్తళ్ళ బ్రదర్స్ పెంటర్, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అండ్ పంచాయితీ రాజ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. సుబ్బారావు, శ్రీ శీరపు అప్పారావు తమ గౌరవ సంతాప ప్రకటిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

విజయవాడ బ్రాంచి వైద్యోద్యోగుల మహాసభ

విజయవాడ, సెప్టెంబరు 28

ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ విజయవాడ బ్రాంచి మహాసభ ఈనెల 16 న ప్రదేశ్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కుంచె అప్పారావు అధ్యక్షతన యిక్కడ జరిగింది.

సభలో పట్టణ కార్మిక నాయకులు శ్రీ జి. రాధాకృష్ణమూర్తి, శ్రీ కుంచె అప్పారావు, శ్రీ యం. అమృతరావు, శ్రీ వి. గురుమూర్తి, శ్రీ రెడ్డి ప్రసంగించారు.

నూతన కార్యకర్తగానికి అధ్యక్షులుగా శ్రీ జి. రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీయుతులు వి. పాచ్చా, యం. మార్తమ్మ, కార్యదర్శి శ్రీ యం. అమృతరావు, సహాయ కార్యదర్శులు శ్రీ యం. మాధవ, శ్రీ హుసేన్, కోశాధికారిగా శ్రీ వి. జగన్నాథం, మరో ఎనిమిది మంది కార్యవర్గానికి ఎన్నికయ్యారు.

సరిక్షణాంబా, బాలదండాయుధం, మోహన మురళి మంగళమ్, బాలభాస్కరరావు, బూరాడ సీతారామయ్యగార్ల మృతివల్ల సమావేశం సంతాపం ప్రకటించింది.

అసుపత్రిలో పడకల సంఖ్య పెంచాలి

రాజమండ్రి, సెప్టెంబరు 18

రాజమండ్రి హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలో పడకల సంఖ్యను వెంటనే 300 కు పెంచాలని యీ నెల 5 వ యిక్కడ జరిగిన పౌర సభ మెడికల్ సర్వీసెస్ డైరెక్టరునూ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరుతూ తీర్మానించింది.

సభకు శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీ నార శ్రీరాములు స్వాగతం చెప్పారు. మందులు లేక, చికిత్స చేయలేనటువంటి పరిస్థితిని ఉద హరిస్తూ, డాక్టర్లు కూడా ప్రతి పనాన్ని కోరకుండా చికిత్స చేయాలని కోరుతూ తీర్మానించింది.

సభకు శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీ నార శ్రీరాములు స్వాగతం చెప్పారు. మందులు లేక, చికిత్స చేయలేనటువంటి పరిస్థితిని ఉదహ

ఆంధ్రా యూనివర్శిటీ పరీక్షా ఫలితాలు

ఓరియంటల్ టైటిల్స్

వాల్తేరు, సెప్టెంబరు 28

1973 వ సంవత్సరం జులై-ఆగస్టు నెలల్లో ఆంధ్రా యూనివర్శిటీచే నిర్వహింపబడిన 'ఓరియంటల్ టైటిల్స్' పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నెంబర్లు ఈ దిగువ విస్తరిస్తాం:

విద్యా ప్రవీణ ప్రిలిమినరీ

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 1 296 97 99 300 71 786 891 1129 30 385 563

జనరల్ పార్టులో: 96 298 372 892 93 94 1132 509

స్పెషల్ పార్టులో: 293 301 75 77 783 89 90 91 93 896 97 1143 44 386 563-ఎ 943

374 1100 1716 నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును.

విద్యా ప్రవీణ ఫైనల్

ప్రథమ శ్రేణిలో: 1394

ద్వితీయ శ్రేణిలో: 104 07 1152 388 89 90 91 92 93 720

తృతీయ శ్రేణిలో: 5 6 105 06 660 64 795 1145 46 47 48 49 50 53 57 58 387 718 19 21

ఈ క్రింది నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును:

664ఎ. 1151 1948

భాషా ప్రవీణ [ప్రిలిమినరీ]

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 7 8 9 10 నుండి 16 110 నుండి 14 17 నుండి 25 27 నుండి 32 34 40 303 నుండి 07 80 నుండి 91 93 నుండి 96 400 01 02 04 05 06 07 09 11 నుండి 40 42 నుండి 57 667 68 72 78 81 800 02 06 09 11 13 13ఎ 98 99 901 02 03 07 08 09 10 12 50 51 53 54 56 నుండి 59 61 నుండి 64 67 70 71 73 75 76 77

1102 03 59 60 62 63 64 68 69 నుండి 77 79 నుండి 83 85 86 87 395 96 నుండి 400 01 నుండి 09 12 నుండి 15 511 12 65 67 71 73 74 76 నుండి 79 81 82 86 87 88 89 90 91 92 నుండి 95 723 24 25 26 28 30 32 34 35 36 37 38 40 41 42 43 44 45 46 47 49 52 53 54 55 56 57 58 59 61 63 65 66 67 69 950 51 52 53 54 56 58 59 60 62 63 64 65 66 68 69 71 72 74 80 82

మాడరన్ ఇండియన్ లాంగ్వేజీలో: 109 15 16 26 33 35 37 38 41 42 309 10 13 15 16 17 97 98 99 403 10 41 60 670 71 74 79 83 85 799 803 05 07 08 15 900 04 05 06 11 13 48 49 52 55 68 69

1161 78 89 90 91 92 94 410 11 17 18 515 64 66 68 69 70 80 83 84 85 97 98 99 602 03 04 722 27 29 31 33 39 48 64 75 76 77 78 955 57 61 70 79 81 87 90 92 93 96 97

2000 01 06 07

సంస్కృతంలో: 19 20 21 22 23 24 25 26 27 28 29 30 139 46 48 49 50 52 53 57 59 60 311 18 22 462 69 70 72 73 74 75 77 78 79 80 81 82 83 84 86 88 690 95 96 97 99 700 01 03 801 17 18 19 20 21 22 23 914 15 17 18 79 81 82 84 85 86 87 88 90 91 92 93

1089 105 06 96 98 99 201 03 04 05 06 07 12 15 16 17 19 419 20 21 22 23 25 26 29 502 10 19 607 08 09 11 12 13 15 16 17 18 21 22 24 25 29 30 31 32 33 34 35 780 81 82 90 91 92

2012 16 18 20 24 25 27 29 37 38

ఈ దిగువ వియ్యబడిన నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును:

17 319 92 464 665 66 69 73 75 77 93 798 804 10 960 66 74

1101 65 66 67 84 88 213 416 750 60 62 68 79 87 986 92ఎ 99 2010

భాషాప్రవీణ ఫైనల్

ప్రథమశ్రేణిలో: 34 490 98 529 924 95

1252 63 64 441 653

ద్వితీయశ్రేణి: 31 35 36 37 40 42 164 64ఎ 67 69 70 72 74 81 326 36 489 92 93 99 508 10 11 12 13 14 15 16 17 18 19 24 25 26 27 28 30 36 706 18 827 28 919 23 25 26 96

1001 05 11 235 38 39 43 45 46 47 50 55 436 37 38 637 46 47 49 50 51 52 794 95 96 97 98

2044 52 55

తృతీయ శ్రేణిలో: 165 68 71 73 331 32 34 491 96 97 501 02 04 05 07 09 20 23 32 708 12 13 20 23 829 31 921 94

1000 06 10 15 107 223 24 29 32 34 36 37 40 42 51 51-ఎ 54 56 56-ఎ 58 430 32 33 42 43 45 638 41 44 45 48 55 799 800 02 03 06 08 09

2042 45 48 49 50 53 54 58 59 65

మోడరన్ ఇండియన్ లాంగ్వేజీలో: 32 33 39 41 43 44 45 48 49 50 51 52 53 54 163 75 76 77 327 28 29 30 33 35 38 491-ఎ 95 500 06 21 22 31 35 38 39 43 44 45 46 707 09 10 11 15 17 22 26 27 28 29 30 832-ఎ 34 35 36 37 40 920 22 99

1003 04 13 14 17 19 20 21 22 225 26 30 31 33 59 62 444 46 521 639 40 42 43 54 56 57 59 60 801 05 07 14 16 18 19 20

2046 47 51 57 61 62 64 66 67

సంస్కృతంలో

185 91 94 552 54 55 716 33 833 41 42 44

1009 23 25 26 28 29 109 10 266 67 69 72 73 74 76 78 434 35 39 47 49 50 503 822 25 27 2060 79 90

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును: 494 714 830

1002 04-ఎ 07 12 90 220 21 22 27 28 41 44 48 53 431 40 2068 68-ఎ 89

భాషా ప్రవీణ కోర్సుకు అడ్మిషన్ టెస్టు

ఉత్తీర్ణులు: 60 62 63 64 65 66 68 69 70 71 72 73 75 76 79 80 81 82 83 84 85 86 88 90 198 99 200 02 03 04 05 06 10 11 14 15 16 17 20 21 22 25 29 30 31 32 34 35 36 40 41 42 43 44 48 51 52 53 55 56 57 58 60 62 64 68 70 71 73 76 77 340 41 42 43 46 47 48 49 50 51 53 54 55 56 57 58 60 62 65 66 558 60 62 63 64 65 66 67 68 69 71 72 73 74 75 76 77 78 79 81 84 85 86 87 88 89 91 92 94 97 98 99 600 01 03 నుండి 07 09 10 11 13 నుండి 16 18 19 20 22 23 24 25 నుండి 28 30 31 33 34 35 36 39 నుండి 44 46 47 49 50 51 737 39 43 46 48 53 56 57 58 59 62 63 65 66 67 69 నుండి 74 76 78 81 845 46 47 50 53 54 57 58 59 61 62 64 67 69 70 73 నుండి 76 79 83 85 86 87 929 30 31 నుండి 34 36 38 40 42 43 44 45

1030 34 35 39 41 42 44 46 47 49 52 53 56 57 59 60 61 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 85 87 94 112 13 15 16 18 నుండి 25 280 84 88 94 95 96 97 99 303 05 09 10 11 12 14 15 18 20 21 23 24 25 27 నుండి 33 35 37 39 40 42 44 45 46 48 49 50 53 54 55 56 60 63 64 66 67 68 69 451 52 53 54 55 57 58 60 61 62 63 64 67 68 69 70 71 75 76 77 78 79 80 81 82 83 85 86 88 91 92 93 94 95 96 504 23 28 29 35 37 39 44 49 50 51 55 56 663 68 70 71 72 73 74 75 76 77 78 80 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 99 700 02 03 04 05 06 08 09 10 12 13 828 29 30 31 32 34 35 36 37 38 39 40 41 42 43 44 46 49 50 57 58 59 60 61 63 65 66 69 70 71 73 75 76 77 79 80 81 87 92 93 94 96 98 99 900 01 02 03 04 05 07 10 11 12

2095 96 97 100 01 03 04 05 07 08 10 11 12 14 15 18 22 23 28 31 34 36 37 38 41 42 45 49 50 51 53 54 56 62 67 69 71 72 76 78 79 81

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును.

881 1033 35ఎ 127 456 530 34 36 53 666 2143

ఓరియంటల్ లెర్నింగ్‌లో సర్టిఫికేట్ ఆఫ్ ప్రొఫిషియెన్సీ

ప్రథమశ్రేణి: 93 1097 1562

ద్వితీయ శ్రేణి: 91 280 81 82 83 87 654 1381 84 2187

తృతీయశ్రేణి: 284 88 91 368 70 653 785 888

1370 72 73 75 77 79 82 499 500 01 05 08 918 22 23 26 27 30 31 38 39 2186

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును:

284-ఎ 85 367 651-ఎ 1088 371 929 40 2189

మెట్రిక్యులేషన్ ఓల్డు రెగ్యులేషన్స్

వాల్తేరు, సెప్టెంబరు 28

1973 జూలై, ఆగస్టు నెలల్లో ఆంధ్రా యూనివర్శిటీ నిర్వహించిన మెట్రిక్యులేషన్ (ఓల్డు రెగ్యులేషన్స్) పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నెంబర్లు ఈ దిగువ ఇవ్వబడ్డాయి:

ప్రథమశ్రేణి: 370 71 72 411 61 669 1021 102

ద్వితీయశ్రేణి: 231 56 368 73 80 81 83 85 90 94 98 403 07 09 12 30 34 37 42 58 64 76 719 24 26 55 812 903 18 1342

తృతీయ శ్రేణి: 1 3 4 5 6 8 9 10 11 12 13 14 17 18 19 20 22 నుండి 28 33 34 35 37 39 40 41 44 47 51 52 53 59 64 67 75 76 77 78 85 నుండి 91 116 21 32 44 53 55 57 58 60 63 65 67 76 81 202 04 05 33 36 38 40 45 50 54 55 63 69 71 76 77 83 81 88 90 92 95 306 08 44 69 76-ఎ 78 87 88 91 92 96 400 01 02 04 05 03 10 13 16 18 నుండి 23 25 నుండి 29 31 32 35 36 39 41 46 నుండి 50 52 53 57 59 62 65 66 70 72 74 75 77 81 82 83 84 85 88 89 90 91 92 93 96 98 508 09 21 36 37 42 53 59 65 85 93 96 613 21 22 26 32 34 38 54 59 62 65 68 82 85 706 09 11 14 15 16 18 41 25 30 31 34 నుండి 40 44 నుండి 48 51 57 58 62 65 67 69 85 81-ఎ 17 20 నుండి 25 34 37 75 81 83 902 14 16 17 19 26 27 29 30 33 34 36 38 42 52 53 54 55 58 61 62 73 80 85 98 99

1000 03 10 12 13 15 16 18 23 37 67 87 98 103 08 30 40 44 48 49 53 56 58 59 65 80 84 85 89 99 202 14 16 22 23 24 25 30 34 37 40 43 49 60 64 66 69 70 73 75 76 78 83 85 87 90 91 92 93 93ఎ 96 97 98 99 301 02 03 05 09 11 17 19 24 38 40 41 44 45 50 52 56 57 413 15 19

క్రింది నెంబర్ల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును:

21 93 340 454 80 95 693 782 807 1050 115 50 218 312 14 16 59 63 407

నూజివీడు సెంటర్‌లో హాజరైన అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును.

క్రింది నంబర్ల ఫలితాలు విడిచి వేయడమైనది:

244 62 68 513 635 48 728 1002 76 383 89

హైద్రాబాద్‌లో ఘెరావో దృశ్యాలు

సచివాలయం వద్ద యువజన సమాఖ్య కార్యకర్తలు.

జిల్లా కలెక్టరు కార్యాలయంవద్ద ఘెరావ్‌కు నాయకత్వం వహించిన ప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుజ్జుల సరళాదేవిని పోలీసులు వ్యానులోకి ఎక్కిస్తున్న దృశ్యం.

ప్రగతిశీల సంస్కరణలకై ఆందోళన

ద్వితీయ విద్యా,వైజ్ఞానిక మహాసభలకు అధ్యక్షత వహిస్తూ శ్రీరామమూర్తి ఉద్బోధ

నెల్లూరు, సెప్టెంబరు 28

సోవరిన్టు సమాజ నిర్మాణంలక్ష్యాన్ని కనుగుణంగా విద్యా రంగంలో ప్రగతిశీల సంస్కరణలకు, ఉపాధ్యాయుల పని పరిస్థితుల మెరుగుదలకు జరిగే ఆందోళనల్లో పాల్గొనాలని ప్రదేశ్ టీచర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. శ్రీరామమూర్తి పేర్కొన్నారు ఉద్బోధించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజి) ఆధ్వర్యాన మూరురోజుల పాటు నిర్వహింపబడుతున్న ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభల కార్యక్రమ నిర్వహణ అయన సమగ్ర విద్యావిధిని తీసుకొని రావడంలోనూ, అంగీకరింపబడిన నిర్ణయాల అమలులోనూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపైన విమర్శించారు.

విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఏ. రామచంద్రన్ సభను ప్రారంభించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ఆనంద వెంకటరెడ్డి ఆంధ్రప్రాంతంలోని, వివిధ జిల్లాలనుండి వచ్చిన 1500 మంది ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

మహాసభ జరుగుతున్న టౌన్ హాల్ ఆవరణ, ప్రాంతాలన్నీ తోరణాలతో, బ్యానర్లతో శోభాయమానంగా అలంకరింపబడినవి.

రాపూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఆదినారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని, ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ వై. పుష్పరాజు ఉపాధ్యాయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అఖిలభారత ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు శ్రీ అమియాదాస్‌గుప్తా, జవహర్ భారతి కాలేజ్ కార్యదర్శి శ్రీ డి. రామచంద్రారెడ్డి, ఆత్మకూరు సమితి అధ్యక్షుడు శ్రీ కె. కృష్ణారెడ్డి, కావలి సభ్యులు శ్రీహరినాయుడు వేదికపై కూర్చున్నారు.

శ్రీరామమూర్తి అధ్యక్షోపన్యాసంలోని కొన్ని భాగాలను క్రింద యిస్తున్నాం:

విద్యారంగానికి కావలసిన నిధులను కేటాయించటంలో ప్రణాళికా సంఘంగాని, కేంద్రప్రభుత్వంగాని పోరంగా విఫలమౌతున్నాయి. అయిదవ పంచవర్ష ప్రణాళికలో విద్యకు మొదట 3200 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయని అనుకొని యిటీవల దీన్ని 2200 కోట్లకు కుదించడం జరిగింది. ఈ మొత్తంలో పైన వివరించబడిన విద్యా లక్ష్యాలను సాధించేదెలా? ఒక నదీ లోయ ప్రాజెక్టు, లేక ఒక భారీ పరిశ్రమకు ప్రాధాన్యమిచ్చిన దాని కంటే, నూతన సమాజాన్ని, నూతన మానవుణ్ణి తీర్చి దిద్దే 'విద్యా ప్రాజెక్టు'కు అధికారు ప్రాధాన్యం నివ్వనక్కరలేదా?

మన రాష్ట్రంలో 72-73 లో విద్యకు కేటాయించబడిన మొత్తాలు తగినంతగా లేవని అదనపు తరగతులకు ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయబడలేదు. కాని 72-73 సంవత్సరం అఖరులో ఈ కేటాయింపుల నుండే ఒక కోటి రూపాయలను (సకాలంలో అర్హు చేయనందున) సరెండర్ చేయుట జరిగింది. ఇది దారుణమైన విషయము. దీన్ని పెద్దనేరంగా పరిగణించి ఇందుకు బాధ్యులెవరో పరిశీలన జరిపి వారిపై చర్యలు తీసుకోవాలి.

ప్రస్తుతం విద్యారంగం నిర్వహణ, అమలుకు-అధికారులు,సమితులు, పరిషత్తులు మున్సిపాలిటీలు, ఎయిడెడ్ మేనేజిమెంట్లు, విద్యాశాఖ, సాంఘిక సంక్షేమశాఖ వగైరాలకు వున్నాయి. విద్యను వీటి నుండి విడదీసి 'విద్యాబోర్డు'కు అప్పగించాలి. రాష్ట్రస్థాయి విద్యాబోర్డుకు జిల్లా శాఖ లుంటాయి. ఈ బోర్డులో ప్రజలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, విద్యాశాఖకు, రద్దు కావున్న వివిధ మేనేజిమెంట్లకు, యూనివర్శిటీలకు ప్రాతినిధ్య ముండాలి.

విద్యా లక్ష్యములను నిర్వచించుకొని, వీటి సాధనకు మార్గాలను నిర్దేశిస్తూ యింతవరకు మన రాష్ట్రంలో "విద్యా చట్టము" చేయబడలేదు. దీన్ని త్వరగా రూపొందించుకోవాలి. విద్యా బోర్డు నిర్మాణానికి ఈ చట్టం అవకాశం కల్పించాలి.

1970 మార్చి 30 న ప్రభుత్వ వక్షన అనాటి విద్యాశాఖ కార్యదర్శి ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు (వీరిలో నేనూ ఒకణ్ణి) సంతకాలు చేసి తుదుచ్చుకున్న ఒప్పంద పత్రంలోని అంశాలు, 1972 అక్టోబరు 21, 22 తేదీలలో అనాటి విద్యాశాఖ మాత్యులు శ్రీ భట్టం శ్రీరామమూర్తిగారు హైద్రాబాదులో ఏర్పాటు చేసిన సమావేశములో అంగీకరింపబడిన అంశాలు ఇంకా చాలా అమలుగాకుండా వున్నాయి. వాటిని అమలు జరిపించుకోవాలి. ముఖ్యంగా 1.4.69 నుండి రిటైరైన వారికి రివిజన్ పెన్షను, అందరికీ పెన్షన్ గ్రేడ్ వగైరా సాధించుకోవాలి.

సమావేశాలు

ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతాలు సమానంగా వుండుట, విద్యాభివృద్ధి కంత అవసరమో విద్యార్థులకు సమాన విద్యావకాశాలుండ అంతే అవసరం, ధనవంతుల పిల్లలు మాత్రమే ప్రవేశము పొందగల 'పబ్లిక్ స్కూళ్ళు' కొనసాగుతూనే వున్నాయి. విద్యాలయాల్లో ఉచిత విద్య పేరు మాటున 'డొనేషన్ల' వసూలు బాహాటంగా అమల్లో వుంది.

హైస్కూళ్ళు, కాలేజీలకే పరిమితంగాక ఈ 'దాన్యం' నర్సరీ కిండర్ గార్డెన్ స్కూళ్ళకు కూడా వ్యాపించియున్నది. విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు "సమాన విద్యావకాశాల సాధన" వైపు తమ దృష్టి మళ్ళించాలి.

ట్యూషన్లు

ఉపాధ్యాయుల కిష్టమైన వెంకటాలు ఈ పరిస్థితిలో సాధారణ జీవితం గడిపే వారికి కూడా వీలు కల్గించనందున ఒక్కొక్క ఉపాధ్యాయుడు ముగ్గురు విద్యార్థులకు ప్రయివేట్ ట్యూషన్లు చెప్పుకోవచ్చునన్న ప్రభుత్వ జి. ఓ. వల్ల హైస్కూళ్లలో మాత్రమే ఉపాధ్యాయులకు కొంత ఆర్థిక సౌకర్యం కలుగుతున్నది. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకి సౌకర్యం నామమాత్రమే. అదీ కొన్ని సబ్జక్టులను బోధించే వారికి వుంటుంది. అయితే ఏ ఒక్కరో ఇద్దరో టీచర్లు ఈ ప్రయివేటు ట్యూషన్లను చేపట్టుటలో అవలంబించే కొన్ని పద్ధతుల వల్ల మొత్తం ఉపాధ్యాయ లోకానికి అపకీర్తి వస్తున్నది. ఈ పరిస్థితులను రానీయకూడదు.

'ప్రయివేటు ట్యూషన్లు' ఉపాధ్యాయుల హక్కు? ఇందుకు మేనేజిమెంటు, ప్రభుత్వ అజమాయిషీ ఎందుకు? ఇత్యాది ప్రశ్నలను కొంత రభస్యటన్నట్టు లేవదీస్తున్నారు. ఈ ఆలోచనా ధోరణి సరైనది గానదని ఉపాధ్యాయ సోదరీ, సోదరులు గుర్తించాలి. ఉపాధ్యాయులిపుడు తరగతిగదిలో చేస్తున్న మానసిక, తత్సంబంధమైన శారీరక శ్రమకే వారు 'లివింగ్ వేజ్'కి హక్కును కల్గియున్నారు. ఈ హక్కును సాధించడమే ఉపాధ్యాయ ఉద్యమ ధ్యేయం.

డిపెన్షన్ల రద్దు స్థానే 'యూనిట్ పెన్షు' విధానము,క్యుమిలేటివ్ రికార్డు పద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెట్టే 'పేగము' చాలా అసంతృప్తిగావున్నది. తీసుకున్నను త్వరిత పర్చాలి. వీటితోపాటు బోధన పరికరాలు, ఇతర కనీస అవసరాలు పాఠశాలలకు సమకూర్చాలి.

పాఠ్య పుస్తకాలు

పాఠ్య పుస్తకాల జాతీయకరణను బలపర్చిన ఉపాధ్యాయ సంఘంలో మొట్ట మొదటిది అనాటి ఉమ్మడి ఫెడరేషన్. కాని యింతవరకు ఈ పుస్తకాల రచన, ప్రచురణ, పంపిణీ సక్రమంగా జరుగుట లేదు. ఈ మూడు ప్రధాన బాధ్యతలను సక్రమంగా, సంతృప్తిగా, సత్వరంగా నిర్వహించుటకు స్వతంత్ర ప్రతిపత్తి గల పాఠ్య పుస్తకాల కార్పొరేషన్‌నుఏర్పాటుచేయుటయేఉత్తమం.

ముప్పిపాలిటీలకు నూటికి నూరుపాళ్ళు విద్యాగ్రాంట్లను అన్ని విద్యాలయాలకు (కాలేజీలతోసహా) నూటికి నూరు పాళ్ళు టీచింగ్ గ్రాంటు, 1.4.69 నుండి స్కూలు, కాలేజీ టీచర్లు, తదితర సిబ్బందికి రివిజన్ లైజాలు పెన్షను అమలు, స్కూలు టీచర్లలోని అన్ని కేటగిరీలకు పెన్షన్ గ్రేడ్లు, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా టీచర్లందరికీ హెచ్.ఆర్.ఎ, వైద్య సౌకర్యం వగైరా పథకాలు, కేంద్ర ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు డి.ఎ.ను కల్గిస్తూ,జి.ఓ.ఇచ్చిన రాష్ట్రప్రభుత్వం జారీచేసి, వీటిని ఆరవ పైనాన్స్ కమీషనుకు సమర్పించి,ఎంతగ్రాంటును ఆశించవచ్చుంది సంపాదించ వీలున్నదో అంతవరకు సాధించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సభాపేరిక నుండి కోరుచున్నాను. జి.ఓ. జారీ చేయబడినదో అర్థిక కమీషన్ మనకుగ్రాంటులను నిపార్సు చేయదన్నది విదితమేగదా!

ఉపాధ్యాయ ఉద్యమం ద్వివిధ ధ్యేయాలతో కొనసాగుతుంది. ఒకటి ఉపాధ్యాయుల సంక్షేమం, రెండు విద్యారంగ భవిష్యత్తు. ఈ రెండూ రెండుకండ్లుగా కాపాడుకోవాలి. ఒక్కొక్క సమయంలో ఒక ధ్యేయానికి ప్రాధాన్యత వుండవచ్చు. అంతమాత్రాన రెండవ ధ్యేయాన్ని మనం వదలుకున్నట్టు గాదు. రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవడమే మనకర్తవ్యం.

త్యాగాలతోను సమ్యగ్ దృక్పథంతోను సమిష్టి నాయకత్వంలో ఉమ్మడి ఫెడరేషన్ పెంపొందించిన సుసాంప్రదాయంలకు నిజమైన వారసులుగా వున్న ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్‌కు మరోసారి నా జేజేలు.

చిలీ వామపక్ష వాయకుల హత్య

కాంటియాగో, సెప్టెంబరు 28

చిలీలోని ఒక రాష్ట్ర మాజీగవర్నర్‌ను, వామపక్ష నాయకుడిని నిన్న కాల్చివేసినట్లు అధికార వర్గాలు తెలియచేశాయి.

మొన్న కాంటియాగోలో ముగ్గురిని కాల్చివేశారు.

సాయుధదళాల ఆయుధగిడ్డంగిపై సెప్టెంబరు 11 వ తేదీన దాడిచేసినందుకు మాజీ గవర్నర్ హెర్నర్ కాస్ట్రోలోబోను కాల్చివేశారు.

బ్యాంకువ్యాన్‌తోసహా రు.7లక్షల అపహరణ

ఢిల్లీలోని పార్లమెంటు స్ట్రీట్‌లో

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

యూనియన్ బ్యాంకు రాందాస్ భాక్ బ్రాంచికి చెందిన ఒక వ్యాన్‌ను నేడు పట్టపగలు దారి కాచి కొంతమంది దుండగులు రు. 7 లక్షల దోపిడీ చేశారు.

దుండగులు వ్యాన్‌లో వున్న పాయింట్ భటుణ్ణి కాల్చి చంపారని, డ్రైవర్ శ్రీవర్గం గాయపడ్డాడని బ్యాంకు అధికారులు తెలిపారు.

ఆ వ్యాన్‌లో మొత్తం 7 గురు వ్యక్తులున్నారు.

పార్లమెంటు స్ట్రీట్ మీదుగా వ్యాన్ రిజర్వు బ్యాంకుకు వెళుతుండగా ఈ సంఘటన జరిగింది.

ఈ వ్యాన్ మామూలుగా రిజర్వు బ్యాంకు వెళ్ళే దారినే వెళుతుండగా, కామ్రేడ్ రోడ్డువద్దకు వెళ్ళేసరికి పెద్ద ప్రేలుడు సంభవించింది.

ఇందులోనే వ్యాన్ మంటి పొగలుజ్వాలించాయి. వ్యాన్ తలుపువెంట కూర్చుని వున్న పాయింట్ భటుడు రక్తపు మడుగులో పడి వుండటం చూచానని అ వ్యాన్‌లో వున్న బ్యాంకు కాషియర్ తెలిపారు.

వ్యాన్‌ను ఆపి అందరు క్రిందికి దిగగా, ఆ చుట్టు క్రమ్ముకొన్న పొగల్లో ఏమి జరుగుతుందో అర్థంగాక నిశ్చేష్టులై పోయామని తెలిపారు.

కొంతసేపటికి తేరుకొని చూడగా, వ్యాన్ కనుచూపు దూరంలో ఎక్కడా కనపడలేదు. దగ్గర ఎక్కడైనా పెబిఫోన్ వున్నదేమోనని చూస్తే, పెబిఫోన్ కూడా ఎక్కడా కన్పించ లేదు అని క్యాషియర్ తెలిపారు.

వెంటనే తిరిగి బ్యాంకుకు వచ్చేసరికి అప్పటికే ఈ వార్త తెలిసి బ్యాంకు ఉద్యోగులు కలవరపడుతున్నారని అయన తెలిపారు.

వ్యాన్‌లోకెళ్ళిన 7గురు వ్యక్తుల్లోముగ్గురు వ్యక్తులు ఎవరో తనకు తెలియదని బ్యాంకు ఎకౌంటెంట్ అన్నాడు.

ఒక తెల్లకారులో 4 గురు వ్యక్తులు వ్యాన్‌ను వెంటాడి, అపి పొమ్మును దోచుకొని పోయారని, దుండగుల కొరకు పోలీసులు గాలిస్తున్నారని పోలీసు వర్గాలు తెలిపాయి.

ఉస్మానియా సెనెట్ సభ్యుల నియామకం

హైద్రాబాద్, సెప్టెంబర్ 28

ఉస్మానియా యూనివర్శిటీ సెనెట్ సభ్యులుగా యీ క్రింధివారిని ఆంధ్రప్రదేశ్ గవర్నరు నియమించారు.

శ్రీ యం.ఆర్. కృష్ణన్(యం.ఎ) యన్. ఎల్లయ్య (ఎస్ కౌన్సిలరు,) కె. రామయ్య, (యం. యల్. ఎ) కల్నల్ వై. ఆర్.పూరి (ప్రిన్సిపాల్, హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్) తండేరావు కుంకర్ (శేఖర సెమెరియల్ హైస్కూల్) అబిడ్‌అలీఖాన్ (ఎడిటరు, సియాసత్) యస్. చెన్నారెడ్డి (మాజీ యం.పి) పి. పాండురంగరావు (అడ్వోకేట్) శ్రీమతి కాంతారామేశ్వరరావు, శ్రీమతి సంగంలక్ష్మీబాయి (మాజీ యం. పి)

సుప్రీం సోవియట్ అధ్యక్షమండలి ధృవీకరణ

అంతర్జాతీయ ఒప్పందాలకు

మాస్కో, సెప్టెంబరు 27

బరాన. జనరల్ అసెంబ్లీ ఆమోదించిన ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక హక్కులపైన, పౌర, రాజకీయ హక్కులపైన వలగిన అంతర్జాతీయ ఒప్పందాలను సుప్రీం సోవియట్ అధ్యక్ష మండలి ధృవీకరించింది.

బరాన జనరల్ అసెంబ్లీ 1966 డిసెంబరు 16 వ తేదీన ఆమోదించినట్లు టి. పి. ఎ. వార్తాసంస్థ తెలియజేసింది.



నేటినుండి ఉదయం ఆటతో
మినర్వా ....మచిలీపట్నం
న్యూపూర్ణా ....విజయనగరం

—రాజశ్రీ రిలీజు

ఇప్పటి పథకం
ఇక ముందు రక్షణ

భవిష్యత్తులోని అవసరాలకు
సమకూర్చుకొనేందుకు
ఉత్తమ మార్గం క్రమం తప్పకుండా పొదుపు చేయడమే

ప్రతినెలా 10 రు.ల పొదుపు చేసి పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్ ఖాతాను జమ కడితే 5 సంవత్సరాల్లో మీకు రు. 710 లభిస్తుంది. ఆకర్షణీయమయిన వడ్డీ—6¼%.

ఖాతాదారు అకాలమరణం చెందినా అదనపు చెల్లింపులు లేకనే
సంరక్షిత పొదుపు పథకంలో
గరువు పూర్తయినప్పుడు చెల్లింపులోపే పూర్తి మొత్తాన్ని ఇస్తారు.



ఇంకా వివరాలకు
మీకు అతి దగ్గరలోని
తపాలాఫీసును
సంప్రదించండి

జాతీయ పొదుపు
మొత్తాల వ్యవస్థ
(భారత ప్రభుత్వం)

టర్కీలో నాటో వైమానిక విన్యాసాలు

లండన్, సెప్టెంబరు 27

ఈ సంవత్సరం నాటో వైమానిక విన్యాసాలు "డీసెంబర్" అనే సాంకేతిక పేరుతో నేడు టర్కీలో పెద్దయెత్తున జరిగినట్లు టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

ఈ విన్యాసాలలో బ్రిటన్, అమెరికా, టర్కీ విమానాలు పాల్గొన్నట్లు బ్రిటిష్ వైమానికదళ ప్రతినిధి తెలియజేశారు. గ్రీస్ ఈశాన్యభాగంలో నాటో కాల్పులాలు విన్యాసాలుకూడా జరిగినట్లుఆ ప్రతినిధి తెలిపారు.







చిత్రకల్పన వారి

అందాల రాముడు

(ఈస్ట్‌మన్‌కలర్)

నేటి రాత్రి 8-30 గంటలకు విజయవాడ[బి], హైదరాబాదు[సి] కేంద్రములలో ఈ చిత్రంపై ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

నేడే చూడండి! మ్యాట్నీతో ప్రారంభం!

ఏ. వి. యమ్. ప్రొడక్షన్స్ సమర్పించు ఆరుళ్ ఫిలిమ్స్

బొమ్మా బొరుసా

రామకృష్ణ, చంద్రమోహన్, చలం, వెన్నిరాడైనిర్మల, నచ్చు, కె. వరలక్ష్మి

గుంటూరు - వాజ్ థియేటర్

కాకినాడ - కల్పన * రాజమండ్రి - అశోక్

పై చిత్రంతోపాటు

'మాతృశ్రీ జిల్లెళ్ళమూడి అమ్మ' రీల్సు చూపబడును.

—విజయ.





సర్కార్ జిల్లాలకు హక్కుదారులు: శ్రీవిజయలక్ష్మీ కంబైన్స్, కాకినాడ. ఫ్రీడెడ్: ఆనంద్ ఎంటర్‌ప్రైజెస్, నైజాం: పూజ్య చిత్ర హైదరాబాద్. తూర్పుగోదావరి జిల్లాకు పంపిణీదారులు: శ్రీవిజయలక్ష్మీ పిక్చర్స్, కాకినాడ

విశాఖపట్నం విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వి. రామకృష్ణారావు. ముద్రణ: స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్, విజయవాడ. 520004 R. No. 1138/56.